

# చైతన్యరథం



## విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

7

## వరప్రదాయిని పోలవరమే !



- 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- 45.72 మీటర్ల ఎత్తులోనే పోలవరం నిర్మాణం

2

# రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

- 10 భారీ పరిశ్రమలు.. 33,966 ఉద్యోగాలు



2

## గ్రామాల్లో హైవే తరహా రోడ్లు

4

రాష్ట్రంలో మొదటిసారి..

## పెట్టుబడుల వరద, ఉద్యోగాల జాతర!

- పరిశ్రమల మంత్రి లోకేష్ ప్రయత్నాలు
- 34 వేల ఉద్యోగాలు కల్పించే 10 భారీ పరిశ్రమలకు అనుమతులు



## అయ్యప్ప భక్తుల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి లోకేష్





## నదుల అనుసంధానం చంద్రబాబు లక్ష్యం

8

## ఇక ఇంటింటికీ రక్షిత తాగునీరు

- డిప్యూటీ సీఎం పవన్ వెల్లడి

7



## రూ.418.75 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

- రైతు కుటుంబాల్లో పండుగ వాతావరణం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

7

## స్వర్ణ గ్రామాల సాధన అందరి బాధ్యత

- 10, 15 గ్రామాలకు ఒక ఉమ్మడి డంపింగ్ యార్డ్
- మండలిలో డిప్యూటీ సీఎం పవన్

10

## వైసీపీ నేతల భూ కబ్జాలు, అక్రమాలపై ఫిర్యాదులు

9

## వైసీపీ ప్రభుత్వంలోనే ఆక్వా సంక్షోభం

9

చైతన్యరథం



# వరప్రదాయిని పోలవరమే!

అమరావతి (చైతన్య రథం): 'రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు జీవనాడి, వెన్నెముక. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రంలో కరవనేది ఉండదు. కరవు నివారించి రైతులకు నీళ్లిస్తే బంగారం పండిస్తారు. ప్రతి ఎకరాకు నీరందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయవచ్చు. ఫ్లోరైడ్ నీళ్లతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. నదుల అనుసంధానం నా జీవిత ఆశయం... కల' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శాసన సభలో మంగళవారం లఘుచర్చలో భాగంగా సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై సీఎం సుదీర్ఘంగా మాట్లాడారు.

## రాజకీయ కక్షతో పోలవరాన్ని నాశనం చేశారు

'పోలవరం ప్రాజెక్టుకు ఒక చరిత్ర ఉంది. 1941 లోనే ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. మొదట 170అడుగుల ఎత్తులో, తర్వాత 208 అడుగుల ఎత్తులో నిర్మించి 340నుండి 700 టీఎంసీ నిల్వ చేయాలని చూశారు. దీనికి రామపాద సాగర్‌గా నామకరణం చేశారు. అప్పట్లోనే పూర్తిచేస్తే రూ.129 కోట్లతో పూర్తయ్యేది. కానీ నేడు రూ.55వేల కోట్లకు అంచనా వ్యయం పెరిగింది. నాడు ఈ ప్రాజెక్టు పూర్తైవుంటే నేడు సుభిక్షంగా ఉండేది. 15.5.1981లో నాటి సీఎం అంజయ్య శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాలేదు. రాజశేఖర్‌రెడ్డి వచ్చాక అస్తవ్యస్తం చేశారు. రాష్ట్ర విభజనతో పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఆదాయం వచ్చే హైదరాబాద్ తెలంగాణకు వెళ్లింది. పెట్టుబడులు వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అమరావతి, పోలవరాన్ని రెండు కళ్లలా భావించి పూర్తి చేసేందుకు శ్రద్ధ పెట్టాం. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టాం. 2014లో ఎన్నికల ఫలితాలు రాగానే రాజ్‌నాథ్‌సింగ్, వెంకయ్య నాయుడుని కలిసి పోలవరం ముంపు మండలాలను ఏపీలో కలపకపోతే ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారుతుందని, సీఎంగా ప్రమాణస్వీకారం చేయనని చెప్పాను. కేంద్రం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేసింది. సమస్యలన్నీ అధిగమించాం. రైట్ మెయిన్ కెనాల్ పటిష్టపర్చాం. పట్టిసీమ పూర్తిచేసి కృష్ణా డెల్టాకు నీళ్లు తెచ్చి కృష్ణా-గోదావరి నదులను అనుసంధానం చేశాం. సమయానికి వర్షాలు పడని సమయంలో ఎగువ నుండి కృష్ణా డెల్టాకు నీరు ఆలస్యంగా వస్తుంది. కానీ పట్టిసీమ పూర్తి చేయడం ద్వారా జూన్‌లోనే నీరందించాం. అప్పుడు కూడా పట్టిసీమ దండగని వైసీపీ రాజకీయం చేసింది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు అందించాం. శ్రీశైలంలో నీటి నిల్వచేయడం ద్వారా సీమకు అందించాం. అనంతపురం జిల్లాకు నీళ్లిస్తే రాష్ట్రంలోనే ధనిక జిల్లాగా అనంతపురం మారుతుంది. కియా పరిశ్రమను అనంతపురం జిల్లాకు తేవాలన్నప్పుడు నీటి ప్రతిపాదన వచ్చింది. దీంతో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి చూపించాం. బెంగళూరు విమానాశ్రయానికి అనంతపురం దగ్గరగా ఉంటుంది. పని చూసుకుని వెళ్లొచ్చని సూచించాం. దీంతో అనంతకు కియా కార్ల పరిశ్రమ వచ్చింది' అని సీఎం చంద్రబాబు వివరించారు.

## 2014-19 నడుమ పోలవరం పరుగులు

'2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టును పరిగెత్తించాం. ప్రాజెక్టును పూర్తి చేయడానికి పీపీఏ, సీడబ్ల్యూసీని సమన్వయం చేసుకుని ముందుకెళ్లాం. ఒక్క రోజులోనే స్పిల్ ఛానల్ కోసం 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాం. కానీ డయాఫ్రం వాల్ ఎక్కడుందో కూడా తెలియని వాళ్లు మంత్రిగా గత ఐదేళ్లు చేశారు. డయాఫ్రం వాల్ 2 కి.మీ పొడవును 100మీటర్ల లోతులో జర్మన్ టెక్నాలజీ ద్వారా 414 రోజుల్లో పూర్తి చేశాం. ప్రాజెక్టుకు గేట్ల అమరికను కూడా ప్రారంభించాం. స్పిల్ ఛానల్ పూర్తి చేశాం. మొత్తంగా ప్రాజెక్టును 72 శాతం మేర పూర్తి చేశాం. నేను నేరుగా పోలవరాన్ని 28సార్లు సందర్శించా. 82సార్లు వర్చువల్‌గా సమీక్షించాను.

- బహుళ ప్రాజెక్టే రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక
- 2027నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ పనులు
- నదుల అనుసంధానం నా జీవితాశయం
- వంశధార గోదావరి కృష్ణా పెన్నాలను అనుసంధానిస్తా
- ప్రతి ఎకరాకూ సాగునీరివ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- 45.72 మీటర్ల ఎత్తులోనే పోలవరం నిర్మాణం
- ప్రాజెక్టును నిర్వీర్యం చేసింది ముమ్మాటికీ వైసీపీనే..
- వాళ్ల అసమర్థతతో రెండువిధాలా నష్టపోయాం..
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సుదీర్ఘ ఉపన్యాసం
- లఘుచర్చలో సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర సమాచారం



టీడీపీ ప్రభుత్వం కొనసాగివుంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేది. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. బుద్ధి జ్ఞానమున్నవాళ్లు ఇంలాంటి పనులు చేస్తారా? రాజకీయ కక్షతో ప్రాజెక్టును నాశనం చేశారు. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయగానే ప్రాజెక్టును నిలిపేస్తున్నట్టు చెప్పారు. సైట్‌లో నిర్మాణ సంస్థను కూడా ఖాళీ చేయించారు. అధికారులను మార్చేశారు. అవగాహనరాహిత్యం, చేతకానితనంతో ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కనీసం 15 నెలలపాటు ప్రాజెక్టువైపు కన్నెత్తి చూడలేదు. 2020 ఆగస్టులో వచ్చిన వరదలతో డయాఫ్రంవాల్ దెబ్బతింది. ఏడాదిపాటు డయాఫ్రం వాల్ దెబ్బతిందని కూడా నిర్ధారించలేకపోయారు. కుట్ర, అవినీతి, అనాలోచిత నిర్ణయంవల్ల ప్రాజెక్టు సర్వనాశనమైంది. సెంట్రల్ వాటర్ కమిషన్ హైదరాబాద్ ఐఐటీ ప్రతినిధులను పంపి పరిశీలన చేయించి డయాఫ్రం వాల్ దెబ్బతిందని నిర్ధారించారు. రూ.440 కోట్లతో నాడు డయాఫ్రం వాల్ నిర్మించాం. ఇప్పుడు దాన్ని రిపేరు చేయాలంటే రూ.490 కోట్లు అవసరం. అయినా నిలబడుతుందని గ్యారంటీ లేదు. మళ్లీ కొత్త డయాఫ్రం వాల్ కట్టడం వల్ల రూ.990 కోట్లు ఖర్చవుతుంది. ప్రాజెక్టు ఆలస్యం, ఖర్చు ఎక్కువ అవ్వడంతో వేల కోట్ల నష్టం వాటిల్లింది. 2019నాటికి 71.93 శాతం పూర్తి చేస్తే... గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి చేసింది. నాడు మేము ప్రాజెక్టుపై ప్రశ్నిస్తే ఇదే సభలో ఒక మంత్రి పర్సెంటా.. అరపర్సంటా తొందరెందుకన్నా అని హేళనగా మాట్లాడారు. వాళ్లకు క్యూసెక్కుకు, టీఎంసీకి తేడా తెలీకపోవడం రాష్ట్రం చేసుకున్న దురదృష్టం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## 45.72 మీటర్ల ఎత్తులోనే పోలవరం డ్యాం నిర్మాణం

'పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2019నాటికి రూ.16,493 కోట్లదాకా ఖర్చు పెడితే, గత ప్రభుత్వం కేవలం రూ.4,900 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. పోలవరం పూర్తయితే 190 టీఎంసీ నింపుకోవచ్చు. అన్ని విధ్వంసాలు చేసింది కాక మళ్లీ గోదావరి నుండి శ్రీశైలానికి నీళ్లు తీసుకెళ్తామని చెప్పారు. గతంలో ఎన్టీఆర్ రాయలసీమకు నీళ్లివ్వకుండా తమిళనాడుకు నీళ్లిచ్చేది లేదని చెప్పారు. తమిళనాడుకు 5 టీఎంసీ నీళ్లివ్వడంతోపాటు కాల్వల ద్వారా నెల్లూరు జిల్లాకు నీళ్లు వెళ్తున్నాయి. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు చూసినా టీడీపీ హయాంలో పూర్తి చేసినవే. పోలవరం ఎత్తు 45.72 మీటర్లుగానే ఉంటుంది. కానీ గత పాలకులు ఫేజ్ 1 అంటూ 41.15మీటర్లకు కుదించారు. 45.72 మీటర్ల ఎత్తుతోనే ప్రాజెక్టు నిర్మాణం ఉంటుంది. దీనికి కేంద్రం కూడా కట్టుబడి ఉంది. ఎత్తు తగ్గిస్తారని డ్రామాలు ఆడుతున్నారు. పోలవరం ద్వారా 350 టీఎంసీ నీళ్లు ఉపయోగించుకోవచ్చు. కుడి కాల్వ ద్వారా 3.2 లక్షల ఎకరాలు, ఎడమ కాల్వ ద్వారా 4 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మరో 24లక్షల ఎకరాలను స్థిరీకరించవచ్చు. 80 టీఎంసీ జలాలను కృష్ణా ఆయకట్టుకు,23.44టీఎంసీ నీటిని విశాఖకు తరలించవచ్చు. 960మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసుకునే అవకాశముంది. 540గ్రామాల్లోని 29లక్షల మందికి తాగునీరు అందించవచ్చు. పోలవరం నిర్మాణం మనందరి బాధ్యత. నిర్దిష్ట సమయంలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తాం. సీఎంగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి పోలవరాన్నే సందర్శించాను. ప్రాజెక్టు పూర్తికి కేంద్రం రూ.12,157కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించేందుకు ఇప్పటికే రూ.2,345 కోట్లు విడుదల చేయడంతో పాటు రూ.460 కోట్లు రీయింబర్స్ చేసింది. ప్రాజెక్టును పూర్తిచేసే కొద్దీ డబ్బులు ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది' అని సీఎం చంద్రబాబు సభకు వివరించారు.

## జనవరినుండి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం

'2025జనవరి నుండి కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణం చేపట్టి 2026కు పూర్తి చేస్తాం. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా విశాఖ, అక్కడి నుండి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా నీరందిస్తాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో తట్టమట్టి కూడా తీయలేదు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కు రూ.960కోట్లతో త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం.వచ్చే వర్షాకాలం నాటికి అనకాపల్లికి నీరందిస్తాం. పోలవరం ఎడమ కాల్వ ద్వారా వంశధార వరకు అనుసంధానం చేయాలనే ఆలోచనలో ఉన్నాం. తద్వారా వంశధారలో ఎక్కువ నీరుంటే దిగువకు కూడా వచ్చేలా చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1 ఫిబ్రవరి 2026నాటికి, గ్యాప్-2 2027 డిసెంబర్ నాటికి పూర్తవుతుంది. ఎట్టి పరిస్థితుల్లో 2027 నాటికి పోలవరం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. కూటమి ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి గర్వంగా ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పేలా చేస్తాం. గోదావరి నీళ్లు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార ఫేజ్ 2, తోటపల్లి, రామతీర్థ సాగరం, మహేంద్రతనయ ఆఫ్ షోర్, మద్దువలస, జంఝావతి, నాగావళి-వంశధార అనుసంధానం, వంశధార-బహుదా అనుసంధానం చేసి తూర్పు గోదావరి నుండి ఉత్తరాంధ్ర వరకు 200 టీఎంసీ వృథా జలాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా రూపకల్పన చేస్తా'మని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు

శ్రీశైలం నుండి ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, తెలుగుగంగ, గాలేరు, నగరి ద్వారా రాయలసీమకు నీరిస్తాం. హంద్రీనీవా సుజల స్రవంతి ఫేజ్-1, ఫేజ్-2 ద్వారా గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టు, కేసీ కెనాల్, భైరవానితిప్ప, తుంగభద్రలో లెవల్ కెనాల్, హై లెవల్ కెనాల్, అప్పర్ పెన్నా, వేదావతి, గురురాఘవేంద్ర ప్రాజెక్టుల ద్వారా రాయలసీమలోని ప్రతి ఎకరాకూ నీరందిస్తాం. కర్నూలు జిల్లాలో 3,4 నియోజకవర్గాలకు తప్ప మిగతా అన్నిప్రాంతాలు నీటి సమస్యను అధిగమించవచ్చు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతానికీ నీరందిస్తాం. గుండ్రేవుల, ఆర్డీఎస్ రైట్ మెయిన్ కెనాల్ కూడా పూర్తి చేస్తాం. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముందుకెళ్తాం. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు నాగార్జునసాగర్ కుడికాల్వ, వెలుగొండ, గుండ్లకమ్మ, సోమశిల ప్రాజెక్టు, హైలెవల్ లెఫ్ట్ కెనాల్, సోమశిల-స్వర్ణముఖి లింక్ కెనాల్, బాలాజీ రిజర్వాయర్, శ్రీనివాస రిజర్వాయర్, మల్లెమడుగు, స్వర్ణముఖి రిజర్వాయర్ ద్వారా నీళ్లిస్తాం. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావర జిల్లాలకు పోలవరం కుడి కాల్వ సమగ్ర వినియోగంతో పాటు పులిచింతల, చింతలపూడి ఎత్తిపోతలతో పాటు గోదావరి- కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం ఫేజ్1 ద్వారా సాగర్ కుడి కాల్వకు నీళ్లిస్తాం. వరికపూడిశెల, వేదాద్రి, గుంటూరు ఛానల్ విస్తరణ, పట్టిసీమ, తాడిపూడి ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తాం. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు పోలరవం ఎడమ కాల్వ, పుష్కర, పురుషోత్తపట్నం ఎత్తిపోతల-గోదావరి ఏలేరు అనుసంధానం ద్వారా ఆ జిల్లాలకు నీరందిస్తాం. గోదావరి నీళ్లు ప్రకాశం బ్యారేజీకి తెచ్చి సాగర్ రైట్ మెయిన్ కెనాల్ కు మళ్లిస్తాం. సాగర్ మెయిన్ కెనాల్ కు గోదావరి నీళ్లు 150 టీఎంసీలు తీసుకెళ్తే...శ్రీశైలంలో మిగులు నీళ్లు నిల్వ చేస్తే సీమకు ఆ నీటిని అందించవచ్చు. బొల్లాపల్లిలో రిజర్వాయర్ కడితే 150 టీఎంసీలు నిల్వ చేయవచ్చు. బొల్లాపల్లి బ్యాక్ వాటర్‌ను నాగార్జున సాగర్‌కు తీసుకెళ్లవచ్చు. పోలవరం నుండి కృష్ణానదికి, అక్కడి నుండి బొల్లాపల్లి, బొల్లాపల్లి నుండి సోమశిల ప్రాజెక్టుకు ప్రతిపాదనలపై చర్చిస్తున్నాం. ఈ ప్రాజెక్టును అనుకున్న విధంగా పూర్తి చేసి రాయలసీమకు నీటి కష్టాలు తీరుస్తాం. దీనికి సుమారు రూ.70 వేల కోట్లు ఖర్చవుతుంది' అని చంద్రబాబు వివరించారు.

## వెలుగొండను పూర్తి చేయకుండానే రిబ్బన్‌కట్ చేశారు

'ఏటా కొన్ని వేల టీఎంసీ నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. గోదావరి నది ద్వారా 4,215 టీఎంసీ నీళ్ల సముద్రంలో కలిశాయి. అందులో మనం వాడుకుంది 126 టీఎంసీ మాత్రమే. కృష్ణా నుండి 845 టీఎంసీ సముద్రంలో కలిశాయి. మన రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల నీటి సామర్థ్యం 1015 టీఎంసీ. ఈసారి దేవుడు కరుణించడంతో అన్ని రిజర్వాయర్లలో నీళ్లున్నాయి. 900 టీఎంసీ జలాలు రిజర్వాయర్లలో ఉన్నాయి. వరుణదేవుడు మాతోనే ఉన్నాడని చెప్పుకున్న వారి హయాంలో 400 టీఎంసీ కూడా లేవు. ఈ యేడాది నీళ్లు సముద్రంలో పోతుంటే చూసి నిద్రరాలేదు. అన్ని రిజర్వాయర్లలో నీళ్లు నింపితే రెండేళ్లపాటు కరవు రాదని ఆలోచించి ప్రాజెక్టులను నీటితో నింపేందుకు శ్రద్ధపెట్టాం. జలవనరుల శాఖ అధికారులు, మంత్రి నిమ్మల రామానాయుడును అభినందిస్తున్నా. తుంగభద్ర డ్యాంమ్‌లో గేటు కొట్టుకుపోతే కర్నాటక ప్రభుత్వం వదిలేసింది. మనం కన్నయ్యనాయుడుని పంపి గేటు అమర్చేలా చేసి నీటి వృథాను అరికట్టాం. వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి ప్రారంభించేది కూడా నేనే. పనులు పూర్తి చేయకుండానే జగన్ రిబ్బన్ కట్ చేశారు. కుప్పంలో అయితే ఇక సినిమా సెట్టింగ్ వేసి ట్యాంకర్లలో నీళ్లు తెచ్చిపోసి డ్రామాలు ఆడారు. నీళ్లెక్కడ అని కుప్పం రైతులు అడిగితే సమాధానం లేదు. హంద్రీనీవా కాల్వను విస్తరించి వచ్చే యేడాది కుప్పం, మడకశిరకు నీళ్లు ఇస్తాం. భైరవానితిప్ప, పేరూరు డ్యాములు కూడా పూర్తి చేస్తాం. నదుల అనుసంధానం ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి నీరందిస్తే తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉండవు' అని సీఎం చంద్రబాబు నాయుడు సభకు వివరించారు.

ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని..

## విజనరీ లీడర్ మన చంద్రన్న




## అన్న క్యాంటీన్లు - పేదల పెన్నిధి చంద్రన్న

1. 204 అన్న క్యాంటీన్ల ద్వారా 2014-19 మధ్య 7.25 కోట్ల మందికి ఆకలి తీర్చారు.
2. జగన్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టారు.
3. 2024 ఆగస్టు 15 నుండి 100 అన్న క్యాంటీన్ల ద్వారా నెలకు 30 లక్షల మందికి రూ.5 లకే భోజనం, టిఫిన్
4. రానున్న రోజుల్లో మరిన్ని అన్న క్యాంటీన్లు ప్రారంభం



చైతన్యరథం

# రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం



అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ తొలి సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి సమావేశంలో గతఐదేళ్లలో పెట్టుబడులు,ఒప్పందాలపై చర్చించారు. కూటమివచ్చాక 5నెలల్లో వివిధ పెట్టుబడుల ప్రతిపాదనలు, ఒప్పందాలు, వాటి పురోగతిపై సమీక్షించారు. మొత్తం 10 భారీ పరిశ్రమలకు సంబంధించి రూ.85,083కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకున్నారు.ఇందులో ఆర్సెలర్స్ మిట్టల్ నిప్పాన్ స్టీల్స్ జెవి నక్కపల్లి సమీపంలోని బంగారయ్యపేట వద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్ (క్యాప్టివ్‌పోర్టుతో కలిపి) తొలిదశ నిర్మాణానికి రూ.61,780కోట్ల పెట్టుబడులతో 21వేల మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రూ.5,001కోట్లు(1495 ఉద్యోగాలు),కళ్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.1430 కోట్లు (565 ఉద్యోగాలు), టాఫే ఫరేషియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.76కోట్లు(250 ఉద్యోగాలు), ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ రూ.3,798కోట్లు(200 ఉద్యోగాలు), అజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ రూ.1046 కోట్లు (2,381 ఉద్యోగాలు), డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్‌పి రూ.50కోట్లు (2 వేల ఉద్యోగాలు), ఆస్ట్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.8,240 కోట్లు(4 వేల ఉద్యోగాలు),గ్రీన్ కో సోలార్ ఐఆర్‌ఈపీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2వేల కోట్లు(1725 ఉద్యోగాలు), ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1662కోట్లు (350ఉద్యోగాలు) పెట్టుబడులు పెట్టనున్నాయి.వీటికి ఎస్ఐపీబీఆమోదం తెలిపింది.

- 10 భారీ పరిశ్రమలు.. 33,966 ఉద్యోగాలు
- భూ సేకరణకు ల్యాండ్ పూలింగ్ విధానం
- భూములిచ్చే వారికి అదే పరిశ్రమలో ఉద్యోగాలు
- మూడు రకాల విధానాలు పాటించి ఒప్పించాలి
- ప్రజా ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సాకారమే లక్ష్యం
- ఎస్ఐపీబీ తొలి సమావేశంలో సీఎం చంద్రబాబు




## పెట్టుబడులు సాధించేలా కృషిచేయాలి: చంద్రబాబు

దేశంలో పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉంది... ఆ పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశంలో సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ఐదేళ్ల పాటు పెట్టుబ డులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా వెనక్కి వెళ్లిపోయారని గుర్తుచేశారు. ప్రభుత్వ టెర్రరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయేలా చేశారన్నారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని, పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి గౌరవం ఇవ్వడంతో పాటు వారికి అన్నిరకాలుగా అధికారులు సహకరించాలని సూచించారు. పెట్టుబడులు పెట్టే వారిని ప్రోత్సహించేలా ప్రభుత్వంలోని ప్రతిఒక్కరూ పనిచేయాలని, దాని వల్ల మన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఏ పాలసీ తయారు చేసినా ప్రజాప్రయోజనాలతో పాటు పారిశ్రామికవేత్తల గురించి ఆలోచించాలని.. అప్పుడే పోటీని తట్టుకుని పెట్టుబడులు సాధించవచ్చని తెలిపారు. ఒక పెట్టుబడిపై చర్చ మొదలైతే దాన్ని సాకారం చేసే వరకు ట్రాక్ చేసి దాన్ని ఫలవంతం చేయాలని సూచించారు.

## మూడు విధానాల్లో భూసేకరణ చేయాలి

పరిశ్రమల అవసరాలతో పాటు భూములు ఇచ్చే ప్రజల సంక్షేమం కూడా చూడాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన భూములు సేకరించే క్రమంలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని పాటించాలని అధికారులకు సూచించారు. పెద్ద పెద్ద పరిశ్రమలకు భూములు కావాల్సిన చోట మూడురకాలుగా భూసేకరణ చేపట్టాలని సూచించారు. రాజధాని అమరావతిలో చేపట్టినట్లు భూ సమీకరణ విధానాన్ని ప్రజల ముందు ఉంచాలని తెలిపారు. రెండో ఆప్షన్ కింద ఏ ప్రాజెక్టు కోసం అయితే భూములు తీసుకుంటున్నారో వాటిలో భూములు ఇచ్చే వారికి అవసరమైన స్కిల్ డెవలప్‌మెంట్ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. లేదంటే ఉన్నంతలో బెస్ట్ ప్యాకేజ్ ద్వారా భూ సేకరణ చేపట్టాలని సూచించారు. పెట్టుబడులు ఎంత ముఖ్యమో... భూములు కోల్పోయే ప్రజల భవిష్యత్ కూడా అంతే ముఖ్యం అన్న ఉపముఖ్య మంత్రి అభిప్రాయాన్ని సీఎం చంద్రబాబు బలపరిచారు. భారీ ప్రాజెక్టుల వద్ద హౌసింగ్ కాలనీలతోపాటు సోషల్ లైఫ్‌కు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేలా కంపెనీలతో పనిచేయాలని పేర్కొన్నారు. అర్సెలార్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా 61వేల మందికి పరోక్షంగా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టును 4ఏళ్లలో కార్యరూపం దాల్చేలా చూడాలని మంత్రులకు సూచించారు. ఇది పూర్తి అయితే ఆ ప్రాంతంలో ఒక కొత్త నగరం ఏర్పాటు అవుతుందని తెలిపారు. అటు మూలపేట పోర్టు, ఈ స్టీల్ ప్రాజెక్టు పూర్తి అయితే ఆ ప్రాంతాల రూపురేఖలు మారిపో తాయని అన్నారు. పెట్టుబడుల విషయంలో కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరిపి అన్ని అడ్డంకులు తొలగించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని సూచించారు. దీని కోసం మంత్రులు, అధికారులు కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను ఎప్పటి కప్పుడు ట్రాక్ చేయాలని సూచించారు.

## గత ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ఇవ్వలేదు

ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను కూడా చెల్లించలేదని వివరించారు. 2014-19 మధ్య గత తెలుగుదేశం హయాంలో పరిశ్రమలకు ప్రోత్సాహ కాల కింద రూ.3883 కోట్లు చెల్లిస్తే..వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో రూ.1961 కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 66 శాతం మేర ప్రోత్సాహకాలు చెల్లించగా... వైసీపీ ప్రభుత్వం 34శాతం మాత్రమే ప్రోత్సాహకాలు ఇచ్చిందని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్‌కమిటీ చైర్మన్ నారా లోకేష్, మంత్రులు అచ్చెన్నాయుడు, టి.జి.భరత్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, బి.సి. జనార్ధన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో హైవే తరహా రోడ్లు

- నిర్వహణ బాధ్యత ఔట్‌సోర్సింగ్‌కు
- కార్లు, లారీలు, భారీ వాహనాలకు మాత్రం టోల్ వసూలు
- గ్రామాల నుండి మండల కేంద్రాలకు అదీ ఉండదు
- వినూత్నంగా ఆలోచించి ఈ నిర్ణయం
- పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉమ్మడి గోదావరి జిల్లాల్లో
- ప్రజల అంగీకారంతోనే అమలు
- శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి(చైతన్యరథం): రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మించే ఉద్దేశంలో ప్రభుత్వం ఉందన్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ అప్పగించే యోచన చేస్తున్నట్లు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. కొత్త రహదారులపై టోల్ వసూలు చేస్తారని, అయితే అన్ని వాహనాలకు టోల్ ఉండదన్నారు. కేవలం కార్లు, లారీలు వంటి భారీ వాహనాలకు టోల్ వసూలు చేస్తారని, ఆటో, బైక్, ట్రాక్టర్లకు ఎలాంటి టోల్ ఉండదని చెప్పారు. గ్రామం నుంచి మండల కేంద్రం వరకు ఎలాంటి టోల్ విధించబోరని కేవలం మండల కేంద్రం దాటిన తర్వాత మాత్రమే టోల్ వసూలు చేస్తారని చంద్రబాబు తెలిపారు. ఇది కేవలం ప్రతిపాదన మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజల ఆమోదంతోనే కొత్త విధానాన్ని అమలుచేస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నాణ్యమైన రోడ్లు నిర్మిస్తే గ్రామీణ ప్రాంతాల స్థితిగతులు మారతాయని చంద్రబాబు తెలిపారు. అభివృద్ధిలో



ఇదొక భాగమని చెప్పారు. ప్రజలను ఒప్పించిన తర్వాత మాత్రమే కొత్త విధానంలో రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు.

ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులపై లక్షలాది గుంతలు ఏర్పడ్డాయన్నారు. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగుతున్నాయన్నారు. జనవరిలో పండుగల సందర్భంగా రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదారులు కనిపించాలనే ఉద్దేశంతో పనులను వేగవంతం చేశామన్నారు. మన దగ్గర డబ్బుల్లేవు.. ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉన్న రోడ్ల నిర్వహణ జాతీయ రహదారుల మాదిరిగా టెండరు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారిస్తున్నామని, రోడ్లు గోతులమయం కావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా భారీ వాహనాలకు టోల్ విధించేలా నాణ్యమైన రోడ్ల నిర్మాణం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాత మాత్రమే కొత్త విధానాన్ని అమలు చేస్తామన్నారు. బలవంతంగా కొత్త విధానాన్ని అమలుచేయడం ఉండదన్నారు. ఈ విధానం బాగుంటుందని సభ్యులంతా భావిస్తే ప్రయోగాత్మకంగా గోదావరి జిల్లాల్లో అమలు చేద్దామని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు. ఈ విధానానికి ఎంతమంది ఎమ్మెల్యేలు అనుకూలంగా ఉన్నారో చెప్పాలని సీఎం కోరగా.. ఎక్కువమంది చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తూ చేతులు ఎత్తారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో మొదలైన.. పెట్టుబడుల వరద, ఉద్యోగాల జాతర!

- ఫలిస్తున్న మంత్రి లోకేష్ ప్రయత్నాలు
- ఎస్ఐపీబీ తొలి సమావేశంలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- 34 వేల ఉద్యోగాలు కల్పించే 10 భారీ పరిశ్రమలకు అనుమతులు, భూముల కేటాయింపు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఐదు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వం లోని ప్రజాప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కోట్లాదిమంది యువత ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రణాళికాబద్ధమైన కృషి ప్రారంభమైంది. ఐదేళ్ల లో 20లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తా మని యువనేత నారా లోకేష్ యువగళం పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే లోకేష్ ఆపరేషన్ ప్రారంభించారు. చంద్రబాబు 4.0 ప్రభుత్వం రాకతో రాష్ట్రానికి పెట్టు బడులు వెల్లువలా వస్తాయని పాదయాత్ర సమయం లో లోకేష్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయి. ఆయన చెప్పినట్లుగానే మిట్టల్ స్టీల్స్, రిలయన్స్ రెన్యువబుల్ ఎనర్జీ, టీసీఎస్, సెరెంటికా గ్లోబల్ వంటి భారీ పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టాయి. ఉద్యోగాల కల్పన సబ్‌కమిటీ చైర్మన్‌గా మంత్రి లోకేష్ చేసిన ప్రయత్నాలు సఫలీకృతమ య్యాయి. ఆదిత్య మిట్టల్‌తో ఒక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ఆ సంస్థను ఒప్పించారు. ముంబాయిలో రిలయన్స్ అధినేతలు ముఖేష్ అంబానీ, అనంత్ అంబానీలతో చర్చలు జరిపి బయో ఇంధన రంగంలో రూ.65వేల కోట్ల పెట్టుబడులకు వారిని ఒప్పించారు. టీసీఎస్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో కేవలం 45 నిమిషాల భేటీతో విశాఖలో 10వేల ఉద్యోగాల కల్పించే టీసీఎస్ యూనిట్ ఏర్పాటుకు ఒప్పించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో జరిగిన స్టేట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ. 85వేల కోట్ల విలువైన 10 భారీ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులతోపాటు భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రీస్టార్ట్ ఏపీలో ఇది తొలి అడుగు. ఉద్యోగాల కల్పన సబ్‌కమిటీ చైర్మన్‌గా ఎస్ఐపీబీ తొలి సమావేశంలోనే యువతకు 34 వేల ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేయడం మంత్రి లోకేష్ సత్తా, సామర్థ్యానికి నిదర్శనం. రాష్ట్రంలో ఉద్యోగాల జాతరకు ఇది ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో యావత్ భారతదేశం ఏపీ వైపు చూసే రోజులు



దగ్గర్లోనే ఉన్నాయి.

సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో 10 భారీ పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ జాయింట్ వెంచర్ నక్కపల్లి సమీపంలోని బంగారయ్యపేట వద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ (క్యాప్టివ్ పోర్టుతో కలిపి) తొలిదశ నిర్మాణానికి రూ.61, 780 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. 2029 నాటికి తొలిదశ పనులు పూర్తిచేసి, 21వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రూ.5001 కోట్లు (1495 ఉద్యోగాలు), కళ్యాణి స్ట్రాటజీ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.1430కోట్లు (565 ఉద్యోగాలు), టాఫే ఫరేషియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.76 కోట్లు (250 ఉద్యోగాలు), ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ రూ.3,798 కోట్లు (200 ఉద్యోగాలు), అజాద్ ఇండియా మొబిలిటీ లిమిటెడ్ రూ.1046కోట్లు (2,381 ఉద్యోగాలు), డల్లాస్ టెక్నాలజీ సెంటర్ ఎల్ఎల్‌పి రూ. 50కోట్లు (2వేల ఉద్యోగాలు), ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.8,240 కోట్లు (4వేల ఉద్యోగాలు), గ్రీన్ కో సోలార్ ఐఆర్ఇపి ప్రైవేట్ లిమిటెడ్ రూ.2వేల కోట్లు (1725 ఉద్యోగాలు), ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1662 కోట్లు (350 ఉద్యోగాలు) సంస్థలు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ ఎస్ఐపీబీ సమావేశం అనుమతులు మంజూరు చేసింది. యువతకు ఇచ్చే ఉద్యోగాల సంఖ్యను బట్టి ఆయా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక పాలసీలకు అనుగుణంగా ఈ ప్రోత్సాహకాలు ఉంటాయి.

# అయ్యప్ప భక్తుల పాలిట ఆపద్బాంధవుడు మంత్రి లోకేష్



- కేరళలో ప్రమాదానికి గురైన భక్తుల వాహనం
- తిండీ,తిప్పలు లేకుండా పోలీస్‌స్టేషన్‌లో పడిగాపులు
- కేరళ పోలీస్ అధికారులతో మాట్లాడిన మంత్రి నారా లోకేష్ బృందం
- భక్తులకు భోజనాలు పెట్టి మరీ విడిచిపెట్టిన పోలీసులు
- మంత్రి లోకేష్, ఏపీ ప్రభుత్వం, మీడియా ప్రతినిధులకు అయ్యప్ప భక్తుల కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): మన రాష్ట్రం కాదు.. అక్కడి భాష తెలీదు.. వారికి ఉన్నదల్లా అయ్యప్ప స్వామి పట్ల భక్తి. అయ్యప్ప సన్నిధికి వెళ్తున్న వారి వాహనం ప్రమాదానికి గురైంది. దర్శనం మాట దేవుడెరుగు.. మొత్తం అయ్యప్ప భక్తులంతా కేరళ రాష్ట్రంలోని ఓ పోలీస్ స్టేషన్లో తిండి తిప్పలు లేకుండా పడిగాపులు కాశారు. ఈ సమాచారం ఏపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్‌కి చేరితే చాలు.. తమకు సహాయం అందుతుందని వారంతా భావించారు. వారి కోరిక ఫలించి వారి ప్రాంతానికి చెందిన మీడియా ప్రతినిధుల ద్వారా మంత్రి లోకేష్‌కి సమాచారం చేరింది. మంత్రి వెంటనే తన బృందంతో కేరళ అధికారులతో మాట్లాడించారు. దీంతో పోలీస్ స్టేషన్ నుంచి ఎటువంటి కేసు లేకుండా అయ్యప్ప భక్తులను విడిచిపెట్టడంతోపాటు, అప్పటివరకు ఆకలితో ఉన్న అందరికీ పోలీసులు భోజనాలు కూడా ఏర్పాటు చేశారు. తమను ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు నారా లోకేష్ అని చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం గొడుగుచింత గ్రామవాసులు ముకుళిత హస్తాలతో ధన్యవాదాలు తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న తమకు సహాయం అందించిన ఏపీ ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్, తిరుపతి పార్లమెంటు టీడీపీ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు, మీడియా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆధునిక టెక్నాలజీతో ఆక్వారంగానికి మేలు

అమరావతి( చైతన్యరథం) : మత్స్య కారులు, ఆక్వా రైతులకు సాంకేతిక విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గించి స్థిరమైన లాభాలు పొందేవిధంగా అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నదని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ డి. డోలా శంకర్ అన్నారు. పోరంకిలోని మత్స్య శాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డోలా శంకర్ మాట్లాడారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా విజయవాడలో గురువారం నిర్వహించనున్నామని తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ నిర్వహించే ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు,పలువురు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర మారుమూలల నుండి మత్స్యకారులు, ఆక్వా రైతులు, మత్స్య పారిశ్రామికవేత్తలు, మహిళా మత్స్యకారిణీలు, మత్స్య సహకార సంఘ సభ్యులు మొత్తం 1000 మంది వరకూ హాజరు అవుతారని అయన తెలిపారు.

చిన్నతరహా మత్స్య పరిశ్రమలను గుర్తించి వాటి సుస్థిర అభివృద్ధికి సాంప్రదాయ చిన్నతరహా మత్స్యకారులు, మత్స్య కార్మికులు, రైతులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక డిమాండ్ నకు అనుగుణంగా మత్స్య ఆహార ఉత్పత్తులను సరఫరా చేసి వారి జీవనోపాధిని మెరుగుపరుచడం ఈ సంవత్సరం నిర్వహించే ప్రపంచ మత్స్యకార దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని కమీషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు, మత్స్య పరిశ్రమలకు రూ. 1-50 పైసలకు సబ్సిడీపై విద్యుత్ సరఫరా అందిస్తున్నదని వీటిని చాలా తక్కువమంది ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఇంటర్ నెట్, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకుని చేపల చెరువుల్లో చేపలకు ఏ వ్యాధులు సంభవిస్తున్నదీ, చెరువుల్లో ఎన్ని చేపలున్నవీ అనేది గుర్తించ వచ్చునన్నారు. టెక్నాలజీ అనుసంధానం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి లాభాలను పొందవచ్చన్నారు. తద్వారా వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు, ఆర్థిక రంగం అభివృద్ధికి కృషి చేసినట్లవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ టెక్నాలజీని అందుబాటులోనికి తీసుకువస్తున్నదని దీనిని ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి సాధించాలన్నారు.

ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో మత్స్యకారులు, ఆక్వా రైతులు ఉత్పత్తి ఖర్చులను తగ్గించి స్థిరమైన లాభాలను పొందడానికి ఎటువంటి నూతన సాంకేతిక విధానాలు అవలంబించాలనేదానిపై 10 ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రం లోని లక్షా 20 వేలమంది మత్స్యకారులకు రక్షణ, భద్రతా కల్పించే ట్రాన్స్ పాండర్‌లు, 2 లక్షల 30 వేలమంది ఆక్వా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గించి వ్యాధులు తక్కువగా వచ్చే బయో ఫ్లోక్ టెక్నాలజీ డ్రోన్స్ ద్వారా మేత, మందులు చల్లే విధానాలపై, నీటి నాణ్యత , వ్యాధుల సమస్యలు, మేతల వినియోగం మొదలైన విషయాలను తెలిపే నూతన సాంకేతిక పరికరాలు, రొయ్యల చెరువుల్లో ప్రాణవాయు సాంద్రత తగ్గినపుడు వాటికంతట అవే తిరిగే ఎయిరేటర్ల టెక్నాలజీ, తక్కువ ఖర్చుతో చెత్త నుండి సంపద సృష్టించే బ్లాక్ సోల్జర్ పై లార్వాల పెంపకం మొదలుగునవి ఈ ఎగ్జిబిషన్ స్టాల్స్ లలో ప్రదర్శించడం ద్వారా మత్స్యకారులకు ఆక్వా రైతులకు అవగాహన కల్పించనున్నామన్నారు. ఇటువంటి టెక్నాలజీ ద్వారా చేపలు రొయ్యల ఉత్పత్తి ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి సాధించే విధంగా మత్స్య శాఖ ప్రణాళిక రూపొందించిందని మత్స్య శాఖా కమీషనర్ అన్నారు. పాత్రికేయుల సమావేశంలో మత్స్య శాఖా జేడీలు లాల్ మహ్మద్, వి. వెంకటేశ్వర రావు, డిడి పి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్మూర్తి నాయుడి లోటు తీర్చలేం

**ప్రధాని మోదీ సంతాపం - నారా రోహిత్‌కు లేఖ**

అమరావతి (చైతన్యరథం): సినీ నటుడు నారా రోహిత్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సంతాపాన్ని తెలియజేశారు. సీఎం చంద్రబాబు సోదరుడు, రోహిత్ తండ్రి నారా రామూర్తినాయుడు గత శనివారం అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బ్రెజిల్ పర్యటనలో ఉన్న ప్రధాని అక్కడి నుంచి రోహిత్‌కు లేఖ రాశారు. రామ్మూర్తినాయుడి మరణవార్త తెలిసి చాలా బాధకు గురయ్యానని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. ఆయన లేని లోటును భర్తీ చేయలేమని చెప్పారు. ప్రజాప్రతినిధిగా సామాన్య ప్రజల సమస్యలు, ఆకాంక్షలపై రామ్మూర్తి గళం వినిపించారని ప్రధాని కొనియాడారు. ఆయన చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని చెప్పారు. కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితులకు ఆయన భౌతికంగా దూరమైనా... అందరి హృదయాల్లో నిలిచే ఉంటారన్నారు. రోహిత్‌కు, ఆయన కుటుంబసభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. ఈ కష్టకాలంలో మీకు మరింత శక్తిని అందించాలని భగవంతుడిని కోరుతున్నానని తెలిపారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# ముందుచూపు

ఐదేళ్లు అసమర్థుడి పాలనలో అఖరు స్థానానికి చేరిన రాష్ట్రాన్ని అగ్రస్థానానికి చేర్చాలంటే -పాతికేళ్లు కృషి చేయక తప్పదు! వికసిత ఏపీ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విశ్లేషించుకుంటే దొరికే సారాంశమిదే.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన వందేళ్లకు.. అంటే 2047నాటికి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఏపీ ఎలాంటి పాత్ర పోషించాలన్న కలలకు రూపమే వికసితాంధ్ర -2047. కేంద్రం రూపొందించిన వికసిత్ భారత్ -2047కు అనుసంధానంగా రాష్ట్ర ప్రభుత్వ మదిలో రూపుదిద్దుకున్న ఆశయమిది. 2047 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిని 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చి.. తలసరి ఆదాయాన్ని 43 వేల డాలర్లకు తీసుకురావాలన్న కలను సాకారం చేసుకోవడానికి చంద్రబాబు 4.0 సర్కారు ఇప్పటికే ఓ రోడ్‌మ్యాప్‌ను అమల్లోకి తెచ్చింది. అందులో భాగంగానే -వార్షిక వృద్ధిరేటు 15 శాతం సాధించాలన్న లక్ష్యం దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ప్రధానంగా పన్నెండు అంశాలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. వాటి అమలుకు పాలనాపరమైన చర్యలు తీసుకోవడం -లక్ష్యసిద్ధిపై చిత్తశుద్ధిని తేటతెల్లం చేసేదే. ముఖ్యంగా మాక్రో టు మైక్రో విధానాన్ని అవలంభించేలా ప్రణాళికలకు రూపకల్పన చేసిన ప్రభుత్వం.. వచ్చే ఐదేళ్లకు జిల్లాలవారీ సిద్ధం చేసిన విజన్ డాక్యుమెంట్ల అమలుకు చర్యలు ఆరంభించింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, ఆహార శుద్ధి పరిశ్రమలకు ఏపీ కేంద్రబిందువయ్యేలా రూపొందించిన పాలసీల అమలుకు శ్రీకారం చుట్టింది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువత నైపుణ్యం పెంచే విధానాలను ఆవిష్కరిస్తూనే.. విద్యారంగంలో సమూల మార్పులకు వీలిచ్చే ప్రయోగాత్మక కార్యాచరణను అమలు చేస్తోంది. దేశ తూర్పు తీర ప్రాంతానికి లాజిస్టిక్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే ప్రణాళికలు అమలు చేస్తూ.. పరిశ్రమల, పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా, అంతర్జాతీయ పర్యాటక హబ్‌గా ఏపీని అభివృద్ధి చేయడానికి తగిన పాలసీలను అమల్లోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దడం.. అందరికీ అందుబాటులో ఆధునిక వైద్య సదుపాయం కల్పించడం.. డిజిటల్ గవర్నెన్స్‌తో ఆర్థికాభివృద్ధికి ఏపీని నమూనాగా తీర్చిదిద్దడంలాంటి చర్యలన్నీ -విజన్ 2047 డాక్యుమెంట్‌లోని అంతర్భాగాలే. జిల్లాలు, సబ్ డివిజన్ల వారీగా సూక్ష్మస్థాయి ప్రణాళికల అమలుతో కుటుంబస్థాయిలో పేదరిక నిర్మూలన, పట్టణ గ్రామీణ ప్రాంతాల మధ్యనున్న అంతరం తొలగింపు, డెమొగ్రాఫిక్ మేనేజ్‌మెంట్‌తోపాటు 'ఈజ్ ఆఫ్ లివింగ్'పై దృష్టి పెట్టడంలాంటి అంశాలన్నీ చంద్రబాబు 4.0 ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలే!

అవినీతిరహిత సమాజాన్ని, నిరుపేదరహిత రాష్ట్రాన్ని కాంక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు -సంపద సృష్టితో ఆ సవాళ్లను అధిగమించే ప్రయత్నాలను పాలనలో చూపిస్తున్నారనడంలో సందేహాలు అక్కర్లేదు. అవినీతిరహిత అభివృద్ధి సమాజం ఆవిష్కృతం కావాలంటే పది సూత్రాలు పాటించక తప్పదంటూ -ఢిల్లీ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ భేటీలో ప్రస్తావించిన ముఖ్యమంత్రి.. పాలనలో ఆచరణాత్మకంగా చూపడం.. ప్రగతి దిశగా అడుగులు వేయడమే. ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తూనే.. మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం రాష్ట్ర పురోగతిలో భాగంగానే చూడాలి. బలమైన యువశక్తి కలిగిన భారత్‌లో.. యువతకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తే సంపద సృష్టి సాధ్యమవుతుందని, ఆ సంపదను పేదలకు పంచితే.. 2047 లక్ష్యాలకు చేరుకునే బాటలు సుగమమవుతాయన్నది ముఖ్యమంత్రి చెప్తోన్న మాట.

75 ఏళ్ల తరువాత కూడా రైతు ఆత్మహత్యలు దేశానికి గౌరవం కాదని పదేపదే చెప్తోన్న చంద్రబాబు.. వ్యవసాయ పాలసీలో రైతుల కోసం ప్రత్యేకమైన విధానాలు రూపొందించారు. దేశ నిర్మాణంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని విశ్వసించే చంద్రబాబు.. అందరికీ విద్య, ఆరోగ్యం చేరువయ్యే ప్రణాళికలను అమలు చేస్తున్నారు. కరవురహిత దేశ ఆవిష్కరణకు నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని సూచిస్తోన్న చంద్రబాబు -ఏపీలో గోదావరి, కృష్ణాలను అనుసంధానించారు. వంశధార, పెన్నా నదులను సైతం అనుసంధానించే ప్రణాళికకు పదును పెడుతున్నారు. అన్ని అర్హతలు, వనరులున్న దేశం ప్రపంచంలో నంబర్ 1 కావాలంటే -2047 విజన్ డాక్యుమెంట్‌ను సత్సంకల్పంతో, చిత్తశుద్ధితో అమలు చేయాలన్నది చంద్రబాబు ఆకాంక్ష. ప్రభుత్వంతో పాటు ప్రజలూ ఒక సంకల్పంతో, ప్రణాళికతో పని చేసి ప్రభుత్వానికి తోడ్పాటు అందించినపుడే -లక్ష్య సాధన సాధ్యమవుతుందన్న ముఖ్యమంత్రి మాటను రాష్ట్రం విశ్వసిస్తోంది. ముందుచూపున్న నాయకుడి బాటన నడిచేందుకు సన్నద్ధమైందని చెప్పడానికి.. ఎన్డీయే సాధించిన అనితరసాధ్యమైన గెలుపే ఒక సాక్ష్యం!!

## మాటకు మాట



**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు పోలవరం గురించి అసత్యాలు చెప్పారు: అంబటి రాంబాబు**



కామన్‌మేన్: పోనీ నిజాలేంటో నువ్వు చెప్పు గురూ! పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో నాకే తెలీదని చెప్పిన మాజీ జలవనరుల మంత్రి చెప్పే నిజాలు వినాలని జనాలు చెవులు రిక్కించి మరీ చూస్తున్నారు..

**అంబటి రాంబాబు: పోలవరం పూర్తి చేయాలన్న సంకల్పం, ఆలోచనే చంద్రబాబుకు లేదు.**

కామన్‌మేన్: ఛ, ఈ మాట ప్రెస్సుదగ్గర అన్నావు కనుక సరిపోయింది.. పబ్లిక్‌లో అంటే కాండ్రించి ఉమ్ముతారు.

**అంబటి రాంబాబు: కేంద్రం కట్టాల్సిన ప్రాజెక్టును రాష్ట్రం ఎందుకు చేపట్టింది?**

కామన్‌మేన్: ఐదేళ్లు పదవిలో ఉన్నపుడే అర్థంకాని విషయం.. మాజీవైన తరువాత చెప్పినా అర్థంకాదులే బాసూ.. అజ్ఞానాన్నెందుకు బయటపెట్టుకుంటావ్?

**అంబటి రాంబాబు: ఏడు మండలాలను కలపడం చాలా గొప్ప నిర్ణయంగా చెప్పుకుంటున్నారు?**

కామన్‌మేన్: నిజమే! తమరికైతే.. జస్ట్ గంటా అరగంట పని. అంతేగా!!

# ఐదు నెలల్లో.. ఐదేళ్ల పాలన

**భారతదేశంలోనే శక్తివంతమైన నాయకుల జాబితాలో 5వ స్థానంలో నిలబడిన ముఖ్యమంత్రి చంద్రబాబు -పాలన ఆరంభం నుంచే తన ప్రత్యేకతను చూపుతూ వచ్చారు. 1995లో తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ ఒక్కో టెర్మ్‌లో ఒక్కో అంశానికి ప్రాధాన్యతనిస్తూ వస్తోన్న చంద్రబాబు -ఈసారి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు. అందులో భాగమే -దేశంలో ఏ రాష్ట్రమూ సాధించని పరిశ్రమల పెట్టుబడులు సాధించడం. ఐదేళ్ల తరువాత రాష్ట్రం ఏస్థాయిలో ఉండబోతోందో చెప్పడానికి -ఈ ఐదు నెలల కాలంలో చంద్రబాబు అండ్ టీం వేసిన రోడ్‌మ్యాప్ చూసి అర్థం చేసుకోవచ్చు.**

-విజయప్రసాద్

**'నేను తొలిసారి 1995లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి చాలాముందే.. 1991లో ఆర్థిక సంస్కరణల శకం మొదలైంది. అప్పటికి ఏడాదిముందే 90ల తొలినాళ్లలో ఇంటర్నెట్ విప్లవం ఆవిష్కృతమైంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపేర్చ లక్ష్యంతో వాటిని అందిపుచ్చుకున్నాను. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ప్రజలతో మాట్లాడి చైతన్యపరిచేందుకు ప్రయత్నించాను. కొత్త విధానాల ప్రభావాన్ని ప్రజలకు వివరించేవాడిని. విభిన్న కార్యక్రమాలతో ప్రజలమధ్యే ఉండేవాడిని. అదే 1999లో గెలుపునకు బాటవేసింది. ప్రజలకు ఇంకా ఏదో చేసేయాలన్న ధ్యాసతో.. వాళ్లను వదిలి ముందుకెళ్లినపుడే ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ప్రజలతోనే ఉండివుంటే.. 2004, 2019లోనూ గెలిచేవాడిని, అభివృద్ధి కొనసాగేది. అందుకే -ఇప్పుడు చాలా స్పష్టతతో ఉన్నా. ప్రజలను నా వెంట తీసుకెళ్తూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తేనే ప్రజాజీవితంలో ఉత్తమ పనులు చేయగలనన్న భావనతో ఉన్నా. అదే చేస్తున్నా'**

నాలుగు రోజుల క్రితం -ఢిల్లీలో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందుస్థాన్ టైమ్స్ శత వసంతోత్సవం సందర్భంగా నిర్వహించిన నాయకత్వ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు అంతరంగమిది.

రాష్ట్ర పాలనా పగ్గాలు చేతబట్టిన ఐదు నెలల కాలంలో సీఎం చంద్రబాబు సాధించిన విజయాలు లెక్కలు వేయడానికి ముందు -ఆయన అంతరంగాన్ని అర్థం చేసుకోవడం అవసరం కనుక.. పై సారాంశాన్ని ప్రసావించాల్సి వచ్చింది. 'ఎన్డీయే సర్కారు 150 రోజుల పాలనా విజయాల'పై నేడు అసెంబ్లీలో లఘు చర్చకు అవకాశముంది. ఈ సందర్భంలో -గత ఐదు నెలల పాలనా కాలంలో చంద్రబాబు 4.0 ప్రభుత్వం సాధించిన విజయాలను సంక్షిప్తంగానైనా ప్రస్తావించుకోవడం -ప్రజాస్వామిక మర్యాద. గత జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసింది మొదలు -ఆ క్షణం నుంచే 'రాష్ట్ర పునర్నిర్మాణ' హామీ నెరవేర్చడానికి కంకణబద్దులయ్యారు చంద్రబాబు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా -తొలి ఐదు సంతకాలు చేయడంతోనే చంద్రబాబు సక్సెస్ గ్రాఫ్ ఆరంభమైంది. అక్కడి నుంచి ఈ ఐదు నెలల కాలంలో చంద్రబాబు అండ్ టీం అవిశ్రాంత పరుగు -ఏపీ భవిష్యత్ ప్రగతికి కొలమానం కాకపోదు.

భారతదేశంలోనే శక్తివంతమైన నాయకుల జాబితాలో 5వ స్థానంలో నిలబడిన ముఖ్యమంత్రి చంద్రబాబు -పాలన ఆరంభం నుంచే తన ప్రత్యేకతను చూపుతూ వచ్చారు. 1995లో తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచీ ఒక్కో టెర్మ్‌లో ఒక్కో అంశానికి ప్రాధాన్యతనిస్తూ వస్తోన్న చంద్రబాబు -ఈసారి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు. అందులో భాగమే -దేశంలో ఏ రాష్ట్రమూ సాధించని పరిశ్రమల పెట్టుబడులు సాధించడం. ఐదేళ్ల తరువాత రాష్ట్రం ఏస్థాయిలో ఉండబోతోందో చెప్పడానికి -ఈ ఐదు నెలల కాలంలో చంద్రబాబు అండ్ టీం వేసిన రోడ్‌మ్యాప్ చూసి అర్థం చేసుకోవచ్చు.

'ఇండస్ట్రీస్‌కి ఫ్రెండ్లీ స్టేట్ -ఏపీ' అన్న విశ్వాసాన్ని ఐదు నెలల పాలనా కాలంలో ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఏతావాతా 3.2లక్షల కోట్ల పెట్టుబడుల రాకకు మార్గం సుగమం చేశారు. ఈ కోణంలో మచ్చుకు కొన్ని ప్రస్తావించుకుంటే.. రూ.60,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ, రూ.1,40,000 కోట్లతో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్స్ స్టీల్ ప్లాంట్, రూ.40,000 కోట్లతో టాటా ప్రాజెక్టులు, రూ.65,000 కోట్లతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్స్, రూ.25,000 కోట్లతో కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్, రూ.1000 కోట్లతో టీసీఎస్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్, ఇంకో రూ.1000 కోట్లతో హెచ్‌సీఎల్ ఫేజ్-2 విస్తరణను చెప్పుకోవచ్చు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మాటల్లో కాదు చేతల్లో చూపెడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు... గత ఐదు నెలల్లో సంక్షేమానికీ అంతే ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు.

'ఎన్డీయే సర్కారు 150 రోజుల పాలనా విజయాల'పై నేడు అసెంబ్లీలో లఘు చర్చకు అవకాశముంది. ఈ సందర్భంలో -గత ఐదు నెలల పాలనా కాలంలో చంద్రబాబు 4.0 ప్రభుత్వం సాధించిన విజయాలను సంక్షిప్తంగానైనా ప్రస్తావించుకోవడం -ప్రజాస్వామిక మర్యాద. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా -తొలి ఐదు సంతకాలు చేయడంతోనే చంద్రబాబు సక్సెస్ గ్రాఫ్ ఆరంభమైంది. అక్కడి నుంచి ఈ ఐదు నెలల కాలంలో చంద్రబాబు అండ్ టీం అవిశ్రాంత పరుగు -ఏపీ భవిష్యత్ ప్రగతికి కొలమానం కాకపోదు.

ఫస్ట్ తారీఖుకే పెంచిన పింఛను రూ.4 వేలు, జీతాల చెల్లింపు, పేదలకు పట్టెడన్నం పెడుతున్న 175 అన్న క్యాంటీన్లు, దీపం -2 పథకం కింద కోటికిపైగా ఉచిత గ్యాస్ సిలిండర్లులాంటివన్నీ ఎన్డీయే సర్కారు సూపర్ విజయాలే. అసమగ్ర ఆర్థిక విధానాలతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక బకాయిల భారాన్ని సైతం చంద్రబాబు సర్కారు బాధ్యతగా మోసింది. ధాన్యం బకాయిలు రూ.1,674 కోట్లు, ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.700 కోట్లు, నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు, గత ప్రభుత్వం పెట్టిన గుడ్లు, చిక్కీల బకాయిలు రూ.175 కోట్లు, విదేశీ విద్య బకాయిలు రూ.32 కోట్లు, రూ.110 కోట్ల డైట్ ఛార్జీల బకాయిలు, రూ.20.52 కోట్ల కాస్మొటిక్ ఛార్జీల బకాయిలు క్లియర్ చేసింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే కాదు, ఉచిత ఇసుక విధానంతో 125 వృత్తులు, వ్యాపారాలకు చేయూత నిచ్చింది. వరదల్లో పంట నష్టం రూ.2 వేల నుండి 10 వేలకు పెంచి.. 4 లక్షల మందికి రూ.601 కోట్లతో ఆదరవు కల్పించింది. పంచాయతీలకు రూ.1,452 కోట్లు, మున్సిపాలిటీలకు రూ.300 కోట్లు నిధులు విడుదల చేస్తూనే.. వైసీపీ వదిలిపెట్టిన గుంతల రోడ్లను రూ.861 కోట్లతో మరమ్మతులు చేస్తోంది. విభజన చట్టం హక్కుల సాధనలో భాగంగా అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరానికి రూ.12,500 కోట్లు సాధించింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు, 75 వేలమంది ఉపాధికి కేంద్రం నుండి ఆమోదం పొందింది. విశాఖ రైల్వే జోన్ భూమి పూజకు రంగం సిద్ధం చేస్తూనే.. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీలుకు రక్షణ కల్పించింది. ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 జిల్లాలతోపాటు అదనంగా ప్రకాశం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ సాధించింది. రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులు రెండున్నరేళ్లలో పూర్తి చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది. రూ.70 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల అమలుకు అనుమతులు సాధించింది.

గంజాయిపై ఉక్కుపాదానికి ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు, ఎర్ర చందనంపై ఉక్కుపాదం, నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీ, రాష్ట్రవ్యాప్తంగా 35 వైద్య కళాశాలల్లో 6,210 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ, రాష్ట్రంలో ఏఐ మరియు క్రీడా విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం, పీపీపీ విధానంలో కృత్రిమ మేధా వర్సిటీ, రూ.953.71 కోట్లతో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం, సుమారు 6,000 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాల కోసం ఇచ్చే మొత్తం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు, తిరుమల ప్రక్షాళన, టీటీడీ లడ్డూల నాణ్యత పెంపు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, ఎస్సీ మహిళలకు రాయితీ రుణాలు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు వెసులుబాటు, మహిళల ఉచిత ప్రయాణం నిమిత్తం 1489 కొత్త బస్సుల కొనుగోలు, రాష్ట్రంలోని 5 కోట్లమంది ప్రజలకు హైబ్రిడ్ విధానంలో 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమాకు ప్రణాళికలు, నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు, హజ్ యాత్రీకులకు లక్ష ఆర్థిక సాయం, ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్రవ్యాపితంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభల నిర్వహణ, రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు, 100 రోజుల్లో 1.07 లక్షల కుటుంబాలకు 466 లక్షల ఉపాధి పని దినాలు కల్పన, రాజధాని రైతులకు కౌలు చెల్లించేందుకు రూ.400 కోట్లు విడుదల, అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతిలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు నిర్ణయం, శ్రీసిటీలో రూ.900 కోట్ల పెట్టుబడులతో రాష్ట్ర యువతకు 2740 ఉద్యోగాలను అందించే 6 సంస్థలకు శంకుస్థాపన, శ్రీసిటీలో పెట్టుబడులకు చంద్రబాబు సమక్షంలో 5 సంస్థలతో పారిశ్రామిక ఒప్పందాలు ఇలా.. రెవెన్యూ, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, హౌసింగ్, పోర్టులు, విద్యుత్, రహదార్లు భవనాలు.. అన్ని శాఖల్లో అభివృద్ధి అడుగులు పడుతూనే ఉన్నాయి. విజయాలు కనిపిస్తూనే ఉన్నాయి. ■

# విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు

- చేనేతకు చంద్రబాబు పాలన ఎప్పుడూ స్వర్ణయుగమే
- 50 ఏళ్లకే చేనేత కార్మికులకు రూ.4 వేల పెన్షన్
- 6 నెలల్లో 3 ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటు
- త్వరలో మరో రెండు వీవర్ శాలలు, 10 క్లస్టర్లు
- 2014-19 నాటి పథకాలన్నీ అమలు చేస్తాం
- అసెంబ్లీలో చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచుతూ, నేతన్నలకు 365 రోజులు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళిశాఖల మంత్రి ఎస్ సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించడంలో భాగంగా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహిస్తామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం చేనేత పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై పలువురు సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానమిచ్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలతో పాటు చేనేత రంగం కూడా పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించక పోవడంతో పాటు నేతన్నల సంక్షేమాన్ని గాలికి వదిలే శారన్నారు. దీంతో ఎందరో చేనేత కార్మికులు బల వర్మరణాలకు పాల్పడ్డారన్నారు. రోజు రోజుకూ పెరిగి పోతున్న పెట్టుబడుల వ్యయం, అమ్మకాల్లేక చేనేత వస్త్రాలు గుట్టలుగుట్టలుగా పేరుకపోవడంతో పాటు చేసిన అప్పులు తీర్చలేక నేతన్నలు ఆత్మహత్యలకు పాల్ప డ్డారన్నారు. నేతన్నల కష్టాలను యువగళం పాదయాత్ర లో లోకేష్, బస్సు యాత్ర చేపట్టిన సీఎం చంద్రబాబు స్వయంగా చూశారన్నారు. ఆనాడే నేతన్నలను ఆదు కుంటామని, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేలా ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు.

### చంద్రబాబు పాలన ఎప్పుడూ నేతన్నలకు స్వర్ణయుగమే...

2014లో రాష్ట్రం విడిపోయి అప్పుల్లో ఉన్నా నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత పరి శ్రమకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని మంత్రి సవిత వెల్ల డించారు. చేనేత రంగ అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. వడ్డీపై రాయితీ ఇచ్చా రన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలకు ఆప్కో ద్వారా 20 నుంచి 30 శాతం ప్రత్యేక రిబేట్ ఇచ్చారన్నారు. త్రిఫ్ట్ పథకంతో నూలు, రంగుల, రసాయినాల కొనుగోలుపై 40శాతం సబ్సిడీ అందజే శారన్నారు. చేనేత సహకార రంగాలకు మార్కెటింగ్ ప్రోత్సాహం కూడా అందించార న్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం టారిఫ్ రాయితీ అందించారని మంత్రి వివరించారు.

### నేతన్నలకు జగన్ అన్యాయం

2019లో అధికారంలోకి వచ్చిన జగన్... నేతన్నల కు తీవ్ర అన్నాయయం చేశాడని మంత్రి సవిత ధ్వజ మెత్తారు. నా నేతన్నలు... నా బడుగు బలహీన వర్గా లు.. అని మాయమాటలు చెప్పి వారిచేత ఓట్లేయిం చుకుని తరువాత రోడ్డునపడేసి... తాను మాత్రం ప్యాలెస్‌లు, బంగ్లాలు కట్టుకున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. 2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం చేనేతల కోసం అమలు చేసిన పథకాలన్నీ జగన్ నిల పేశాడన్నారు. నేతన్న నేస్తం పథకం కింద కేవలం వైసీపీ కార్యకర్తలకు మాత్రమే బటన్ నొక్కి సాయం చేశాడన్నారు. అర్హులైన నేతన్నలకు మాత్రం జగన్ తీవ్ర అన్యాయం చేశాడని మంత్రి సవిత మండిపడ్డారు.

### ఎన్నికల హామీల అమలు

యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ స్వయంగా నేతన్న కష్టాలు చూసి చలించిపోయారు. తీవ్ర కష్టాల్లో ఉన్న నేతన్నలకు ఆదుకోవాలన్న సదుద్దే శంతో మంగళగిరిలో వీవర్ శాలను ఏర్పాటు చేశారని మంత్రి సవిత తెలిపారు. ఆ వీవర్ శాల ద్వారా నేతన్నలకు 365 రోజులూ పని కల్పిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాటి నుంచి నేత న్నలకు ఆదుకునేలా సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతోందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన అన్ని హామీలను నెరవేర్చేలా పలు పథకాలు అమలు చేస్తున్నామన్నారు. చేనేత కార్మికులకు 50 ఏళ్ల కే రూ.4వేల చొప్పున వృద్ధాప్యపు పెన్షన్లు అంద జేస్తు న్నాన్నారు. త్రిఫ్ట్ ఫండ్, వీవర్స్ ముద్ర పథకాలు అమ లు చేస్తున్నామన్నారు. పవర్ లూమ్ యూనిట్లకు 50 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. నేతన్నల అభి వృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తారని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### ఆప్కో షోరూమ్ లో పెరిగిన అమ్మకాలు

నేతన్నలకు మేలు కలిగేలా 200 యూనిట్లు, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. నేతన్న లకు ఆరోగ్య బీమా పథకం అమలు చేయబోతున్నా మన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే చేనేత బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడలోని చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి ప్రారంభించారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని, దీంతో ప్రస్తుత ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతున్న నమ్మకం చేనేత కార్మి కుల్లో ఏర్పడిందన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న ప్రచా రంతో ఐదు నెలల్లో ఆప్కో ద్వారా అమ్మకాలు 9.8 శాతం, రెడీ మేడ్ వస్త్రాల అమ్మకాలు (లివరీ సేల్స్) 70శాతం పెరిగాయని తెలిపారు. త్వరలో సెల్లర్స్ అండ్ బయర్స్ సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి తెలిపారు. ఈ సమావేశం ద్వారా చేనేత వస్త్రా ల విల్వలను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ఈ- కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల విక్రయాలు చేపట్టామని, గడిచిన 6 నెలల్లో రూ.32.50 లక్షల అమ్మకాలు చేశామని మంత్రి వెల్లడించారు. 6 నెలల కాలంలో 3 ఆప్కో షోరూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆప్కోలో కస్టమర్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరిం చేందుకు, మార్కెటింగ్ స్కిల్స్ పెంచుకునేందుకు షో రూమ్ మేనేజర్లకు శిక్షణ ఇచ్చామని మంత్రి సవిత వెల్లడించారు.

### రాష్ట్రంలో 2 వీవర్ శాలల ఏర్పాటు

ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్లు నేతన్నలకు నూతన డిజై న్లపై శిక్షణ ఇచ్చి చేనేత ఉత్పత్తుల విక్రయాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (ఎన్ఐ ఎఫ్టీ) ఏర్పాటు చేయబోతున్నామన్నారు. చేనేత వస్త్రాల పై 5శాతం మేర జీఎస్టీ రియింబర్స్‌మెంట్ ఇవ్వబోతు న్నామని తెలిపారు. కొత్తగా 10 క్లస్టర్లు ఏర్పాటు చేయ నున్నామని, ఆదిత్య బిర్లా గ్రూప్ సహకారంతో 4,5 జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్ శాల మాదిరిగా...రెండు వీవర్ శాలలు ఏర్పాటు చేయడానికి విజయనగరం, కర్నూలు ఎంపీలు ముందు కొచ్చారని, ఇందుకోసం వారు చెరో కోటి రూపాయల నిధులు కేటాయించారని తెలిపారు. దీంతో చేనేతలకు చంద్రబాబు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువైందన్నారు. చేనేత వస్త్రాలు ధరించా లని, మన సంప్రదాయాలను కాపాడుకుందామని, నేత న్నలకు అండగా ఉందామని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభుత్వం ప్రచార కార్యక్రమాలు చేపట్టిందన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలతో పాటు వినియోగం పెరిగే లా ఎయిర్ పోర్టుల్లోనూ ఆప్కో షోరూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. త్వరలో విదేశాల్లోనూ చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించబోతున్నామని, ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారయినా చేనేత వస్త్రాలు ధరించాలని అసెంబ్లీ వేదికగా మంత్రి సవిత కోరారు.

---

## 23న అమెరికాలో తెలుగుకళా సమితి దీపావళి వేడుకలు

- అలరించనున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు
- పాల్గొననున్న టాలీవుడ్ హీరోయిన్లు, సెలబ్రిటీలు

అమరావతి(చైతన్యరథం): అమెరికాలోని న్యూజెర్సీలో 40 సంవత్స రాలుగా తెలుగువారికి సేవలందిస్తూ అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ సంస్థ తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో నవం బర్ 23న దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు మధు అన్నా తెలిపారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాల కొనసాగింపు గా తెలుగు కళా సమితి ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమాలు మానవ సంబంధాలు పెంపొం దడమే కాక మానసిక ఒత్తిడిని తగ్గిస్తా యని తెలిపారు.

మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి పది గంటల వర కు వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్య క్రమాలు, మ్యూజికల్ నైట్, ఫ్యాషన్ షో, సామెతల వేట-మెదడుకు మేత పేరుతో సాహిత్య పోటీలు తదితర కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. మన్నవ సుబ్బారావు, ఉపేంద్ర చివుకుల, ప్రము ఖ ఆధ్యాత్మిక వేత్త శంకరమంచి రఘు శర్మ ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రముఖ కమెడియన్ శివారెడ్డి మిమిక్రీ ప్రదర్శనతో పాటు సింగర్లు భర ద్వాజ్,దివిక,యామిని ఘంటసాల ఆహూ తులను అలరిస్తారని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ పాకాల లైవ్ ప్రోగ్రాం ఉంటుందని వివరించారు. టాలీవుడ్ హీరోయిన్లు, సెలబ్రిటీలు పాల్గొం టారని తెలిపారు.

---

## ఇక ఇంటింటికీ రక్షిత తాగునీరు

- డిప్యూటీ సీఎం పవన్ వెల్లడి
- సమస్యను గాలికొదిలేశారని జగన్ పాలనపై ధ్వజం
- గ్రామానికి రూ.4 లక్షలు కూడా ఖర్చు చేయలేదని విమర్శ
- ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఫిల్టర్ బెడ్లు మార్చలేదని ధ్వజం

అమరావతి( చైతన్యరథం) : ప్రజారోగ్య పరిరక్షణ, కనీస మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభు త్వం గ్రామానికి రూ.4 లక్షలు ఖర్చు చేసి ఉంటే ప్రజలకు రక్షిత తాగు నీరు అంది ఉండేదన్నారు. అది కూడా చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో రంగుమారిన నీరు పంపుల ద్వారా వెళ్ళే పరిస్థితి నెల కొంద న్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించ డంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ఇటీవల పల్లె పండుగ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తమ నియోజక వర్గంలో రంగుమారిన నీటి సరఫరా సమ స్యను ఉపముఖ్యమంత్రి వర్యులకి తెలియ చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరిం చాలని ఆర్.డబ్ల్యూ.ఎస్.అధికారులను ఆదే శించారు. ఇందుకు అనుగుణంగా అక్కడ చర్యలకు ఉపక్ర మించి నీటి పరీక్షలు నిర్వహించి గ్రామాల్లో ఫిల్టర్ బెడ్స్ మార్చా రు. రూ.3.3 కోట్లు నిధులు ఇందుకు వ్యయం చేశారు. ఈ క్రమంలో పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా గుడివాడ నియోజకవర్గం వలివర్తిపాడు గ్రామంలో నిర్వహణ పనులకు ముందు, తరవాత ఉన్న జలాల శాంపిళ్లను చూపిం చారు. పవన్ కళ్యాణ్ గారు అధికారులకు దిశానిర్దేశం చేస్తూ "ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణా లను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్ద న్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డయేరి యా లాంటివి ప్రబలాయన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల వ్యవధిలో నిర్వహణ పనులు చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు సరఫరా అనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు నిర్మాణాత్మకంగా పనులు చేపడుతున్నామని వెల్లడించారు. గుడివాడ నియోజకవర్గంలో తీసుకున్న తక్షణ చర్య లు ఒక మోడల్‌గా తీసుకోవాలి" అన్నారు.

---

## రూ.418.75 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు

- విక్రయించిన 24 గంటల్లోనే నగదు జమ
- రైతు కుటుంబాల్లో పండుగ వాతావరణం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి(చైతన్యరథం): ధాన్యం అమ్మిన 24 గంటల నుంచి 48గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు పౌరసర ఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత ప్రభుత్వంలో ఎప్పుడెప్పుడా నగదు జమ అయ్యేదని ఎదురుచూపులు చూసి ఇబ్బందులు పడ్డారన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే నగదు అకౌంట్‌లో జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం అనేందుకు ఇదే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో తూర్పు, పశ్చిమ, ఏలూరు, కాకినాడ, కోనసీమ, కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల్లో మొత్తం 617 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 24,051 మంది రైతుల నుంచి 1,81,988 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరిం చారు. ఇప్పటివరకు రూ.418.75కోట్ల విలువైన ధాన్యం కొనుగో లు చేసినట్లు చెప్పారు. ఇందులో రూ.391.50 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. 24 గంటల్లోపు రూ.281.30కోట్లు, 24 గంటల నుంచి 48 గంటల్లో రూ.10.20 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ధాన్యాన్ని ఎప్పుడు ఎక్కడ అమ్ముకోవాలో రైతులే నిర్ణయిం చుకునేలా వాట్సాప్ చాట్ బోర్డ్‌ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మొబైల్ ద్వారా ప్రత్యేక వాయిస్ సేవలందిస్తున్నట్లు చెప్పారు. గోతాల సరఫరా నుంచి రవాణా వరకు అన్ని విధానాలను సులభతరం చేసినట్లు వివరించారు.

చైతన్యరథం

# నదుల అనుసంధానం చంద్రబాబు లక్ష్యం






- పోలవరం జాప్యానికి జగనే కారకుడు
- నీటిపారుదల రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద పీట
- జగన్ మూసేసిన ఎత్తిపోతల పథకాలన్నీ పునరుద్ధరిస్తాం
- అసెంబ్లీలో మంత్రి రామానాయుడు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో మొత్తం 1047 ఎత్తిపోతల పథకాల్లో 450 పథకాలు వరకు మూతపడ్డాయని, వీటిని పునరుద్ధరిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నదుల అనుసంధానం సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. ఇందుకు కీలకమైన పోలవరం ప్రాజెక్ట్‌ను గత వైసీపీ ప్రభుత్వం అసమర్ధ పాలనతో పడుకోబెట్టిందన్నారు. మంగళవారం శాసనసభలో పలువురు సభ్యుల ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇస్తూ నీటిపారుదల రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు జాప్యానికి, డయాఫ్రమ్ వాల్ విధ్వంసానికి జగనే కారకుడని ధ్వజమెత్తారు. అసమర్ధత ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న జగన్ పోలవరం పై సమాధానం చెప్పలేకే అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేస్తున్నారన్నారు. చంద్రబాబు తన హయాంలో ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చుకొని 72 శాతం పనులు పూర్తి చేశారన్నారు. గత ఐదేళ్లలో జగన్ ఈ ప్రాజెక్టును 20 -30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిపోయారన్నారు. ప్రధానంగా 2020 ఆగస్టులో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదన్నారు. జగన్ ప్రభుత్వ నిర్వాకంతోనే పాజెక్టులో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందన్నారు. అసలు డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా తెలియని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. పైగా 2021, 2022 నాటికి పూర్తి చేస్తామని చెప్పడం జగన్ అవగాహనారాహిత్యానికి నిదర్శనమన్నారు. పోలవరం ప్రాజెక్టు పట్ల గాని, రైతుల పట్ల గాని జగన్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారంటే ఆ ప్రాజెక్ట్‌కు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత అర్ధమవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించటంతోపాటు నదుల అనుసంధానం చంద్రబాబు లక్ష్యమని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు అందిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.

### ఐదేళ్లలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

జగన్ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా విధ్వంసానికి గురైందన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులు, బ్యారేజీలు, జలాశయాలు, కాలువలు, డ్రైన్ల నిర్వహణను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని, మరమ్మతులు మాట ఎలా ఉన్నా కనీసం గ్రీజు పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. ఇరిగేషన్ వ్యవస్థలో కీలకమైన లస్కర్లు 7224 మంది అవసరం కాగా 1515 మంది మాత్రమే ఉన్నారని, వారికీ ఏడాది కాలంగా జీతాలు ఎగ్గొట్టిందని మంత్రి రామానాయుడు దుయ్యబట్టారు. ఆయకట్టు ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణకు ఏడాదికి రూ.983 కోట్లు కేటాయించాల్సి ఉండగా జగన్ ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి కేవలం రూ. 127 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. 2014 -19 మధ్య గత టీడీపీ ప్రభుత్వంలో రూ.7 లక్షల కోట్లు బడ్జెట్ ఉంటే రూ. 72 వేల కోట్లు ఇరిగేషన్‌కు కేటాయించామన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బడ్జెట్ రూ.12 లక్షల కోట్లు ఉంటే ఇరిగేషన్‌కు కేవలం రూ.38 వేల కోట్లు మాత్రమే కేటాయించారని మంత్రి వివరించారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలనా దక్షుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఇరిగేషన్ వ్యవస్థకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. తొలిగా కాలువలు, డ్రైన్లలో గుర్రపు డెక్క, తూడు, పూడిక తొలగింపు వంటి అత్యవసర పనులకు రూ. 284 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. హంద్రీనీవా ప్రాజెక్టులో భాగమైన అడివిపల్లి రిజర్వాయర్ పనులు నిలిచిపోయిన పాపం జగన్‌దే అన్నారు. ఈ పనులను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. అడవిపల్లి రిజర్వాయర్ పనులకు సంబంధించి గత టీడీపీ ప్రభుత్వంలో 2019 లోనే వంద శాతం పూర్తయ్యాయని, గత వైసీపీ ప్రభుత్వంలో మెయిన్ కెనాల్, నీటి సరఫరా నిర్వహణకు సంబంధించి కొంచెం కూడా పనులు జరగలేదన్నారు. ఈ పనులు ముందుకెళ్లేలా మూడు దశల్లో మొత్తంగా కలిపి రూ. 350 కోట్లు అవసరమని ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారని, త్వరలో టెండర్లు పిలుస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. గత ఐదు నెలల్లోనే వారానికి రెండు సార్లు సమీక్షలు చేస్తూ ఇరిగేషన్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్ల సామర్థ్యం 961 టీఎంసీలు కాగా ప్రస్తుతం 844 టీఎంసీల సామర్థ్యంతో 87 శాతం పైబడి నీటి నిల్వలతో నింపినట్లు మంత్రి రామానాయుడు వెల్లడించారు.

### సీమకు జగన్ తీరని ద్రోహం: కాలవ



నీటిపారుదల ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ జరిగిన చర్చలో పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పోలవరం విధ్వంసం సహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వీర్యంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్ నీటిపారుదల ప్రాజెక్టులపై పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శించిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. అనంతపురం, చిత్తూరుతోపాటు రాయలసీమ జిల్లాలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశారని ఆయన ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు 512 టీఎంసీలను ఏపీకి, 299 టీఎంసీలు తెలంగాణకు కేటాయించేలా సీఎం చంద్రబాబు కృషి చేశారని ఆయన చెప్పారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాయలసీమ అత్యంత నీటి దుర్భిక్షంతో కొట్టు మిట్టాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం తాగునీరు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నీటి ఇబ్బందులు లేకుండా ఎన్డీఏ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చెప్పారు.

### నిర్వాసితులకు జగన్ అన్యాయం: బాలరాజు



పోలవరం నిర్వాసితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం భూములు, ఇళ్లు వదులుకుంటే గత వైసీపీ ప్రభుత్వం వారికి తీరని అన్యాయం చేసిందని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల కోసం 70 శాతం పునరావాస కార్యక్రమాలు గత టీడీపీ హయాంలోనే పూర్తి చేశారని ఆయన చెప్పారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఒక్క నిర్వాసితుడికీ న్యాయం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావాస కార్యక్రమాలు పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు.

### రివర్స్ పాలనలో నాశనం: బండారు



పోలవరాన్ని మొదట నాశనం చేసిన నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి విమర్శించారు. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో పాటు, లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ప్రాజెక్ట్ పోలవరం అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నవయుగ కంపెనీ 72 శాతం పనులు పూర్తి చేయడంతోపాటు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించిందని చెప్పారు. అయితే ప్రభుత్వం మారడంతో 10 నెలలపాటు రివర్స్ టెండరింగ్ పేరుతో కాంట్రాక్టర్‌ను మార్చి ప్రాజెక్టును రివర్స్ చేశారని ధ్వజమెత్తారు. అటువంటి ప్రాజెక్టును తిరిగి చంద్రబాబు సీఎం అయ్యాక.. కేంద్రం నుంచి రూ.13వేల కోట్లు తెచ్చి మరలా జీవం పోశారన్నారు.

### ప్రాజెక్ట్‌లను గాలికొదిలేశారు: ప్రత్తిపాటి



వైసీపీ హయాంలో గత ఐదేళ్లపాటు ఒక్క ఎకరాకు అదనపు నీరు ఇవ్వలేదని చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. జలయజ్ఞాన్ని పూర్తి చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ప్రాజెక్టులను గాలికొదిలేశారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌కు వెళ్లిందని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు.

### ఆ పాపం జగన్‌దే: బుచ్చయ్య చౌదరి



పోలవరం వద్ద ఎగువ కాఫర్ డ్యామ్ గ్యాప్ భర్తీ చేయకపోవడం వల్ల డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జాప్యానికి జగన్‌రెడ్డి అసమర్ధ విధానాలే కారణమన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్ర ప్రజలు నష్టపోయారన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌ను ముంచేసిన పాపం జగన్‌దే అన్నారు. వాస్తవాలు దాచిపెట్టి ప్రాజెక్ట్ నిర్మాణంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

### పోలవరానికి పొగపెట్టిన జగన్: ఆదినారాయణరెడ్డి



పోలవరానికి జగన్ పొగపెట్టారని, అమరావతికి అగ్గిపెట్టారని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ధ్వజమెత్తారు. గండికోట ప్రాజెక్టుకు డబ్బులు ఇవ్వకుండా ఆపేశారని ఆయన ఆగ్రహించారు. వైసీపీ అధినేత జగన్‌కు ఏ విషయంపైనా అవగాహన లేదని విమర్శించారు. పాలన తెలియని జగన్ హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులకు ఐదేళ్లపాటు గ్రహణం పట్టిందన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే ఆక్వా సంక్షోభం



- మూడు జీవోలు తెచ్చి ఆ రంగాన్ని సర్వనాశనం చేశారు
- వారి ఘనకార్యాలతోనే డిస్కంలపై రూ.1990 కోట్ల భారం
- ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లంటూ రైతులను మోసగించారు
- కూటమి ప్రభుత్వంలో ఆక్వారంగానికి పూర్వవైభవం
- సీఎం చంద్రబాబు రాయితీలు ప్రకటించి ఆదుకున్నారు
- ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 రాయితీ పొడిగింపు
- ఇకనుంచి వారికి ఎటువంటి మార్కెట్ సెస్ ఉండబోదు
- ట్రాన్స్‌ఫార్మర్ల ధరలపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం
- అసెంబ్లీలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో తీసుకొచ్చిన జీవోలతో ఆక్వా రంగం సర్వనాశనం అయిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఆక్వా రంగానికి సంబంధించి అసెంబ్లీలో మంగళవారం సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆక్వారంగాన్ని, రైతులను ఏ విధంగా గత వైసీపీ ప్రభుత్వం సంక్షోభం లోకి నెట్టివేసిందనే విషయాలను వివరించారు. 2019 వరకు లాభాల బాటలో ఉన్న ఆక్వా రంగం గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సంక్షోభంలోకి వెళ్లిందని తెలిపారు. ఆక్వా పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వెల్లడించారు. ఆక్వా జోన్‌లలో ఉన్న 10 ఎకరాల ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50 రాయితీని పొడిగిస్తున్నట్లు వివరించారు. అదే విధంగా ఆక్వా రైతులకు ఎటువంటి మార్కెట్ సెస్ లేదని స్పష్టం చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లపై పరిశీలన

ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు గణనీయంగా పెరిగాయని సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ రైతులకు ఏ విధంగా లాభసాటిగా అందించాలో... విద్యుత్ శాఖ పరంగా ఆక్వా రైతులకు ఎలా మేలు చేయాలనే దానిపైనే దృష్టి కేంద్రీకరించినట్లు వివరించారు. అదేవిధంగా 25 కేవీ, 65 కేవీ, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ల రేట్లు పక్క రాష్ట్రాల్లో ఏ విధంగా ఉన్నాయో కూడా పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

## మూడు జీవోలతో 70 శాతం ఆక్వా రైతులకు మొండిచేయి

రైతులను తికమక పెట్టే మూడు జీవోలను వైసీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆక్వా రైతులకు పూర్తిస్థాయిలో సబ్సిడీలను అందించడంలోనూ వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి నిబంధనలు లేకుండా ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ అందించామని తెలిపారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో 70 శాతం మంది రైతులకు సబ్సిడీలు తొలగించారని విమర్శించారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్ అనే పేరుతో 10 ఎకరాలు, 5 ఎకరాలు అంటూ సాధ్యమైనంత వరకు ఆక్వా రైతులకు సబ్సిడీలు ఎగ్గొట్టే ప్రయత్నం చేశారని సభలో వివరించారు. ఈ కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని స్పష్టం చేశారు. ఐదేళ్లలో రూ.1.12 లక్షల కోట్ల అప్పులతో విద్యుత్ రంగ సంక్షోభం దిశగా వెళ్లి.. డిస్కంలు దివాళా తీసే స్థితికి వచ్చాయని తెలిపారు. ఆక్వా రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వివ రించారు.

## హేచరీస్ సమస్యలనూ పరిష్కరిస్తాం

శీతాకాలానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హేచరీలలో వచ్చే ఇబ్బందులను ఏ విధంగా అధిగమించాలో కార్యాచరణ రూపొందిస్తున్నటు తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హేచరీస్ యజమానులతో విద్యుత్ శాఖ పరంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం ఆక్వారంగ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో, మూడు అసంబద్ధ జీవోలతో ఆక్వా రంగం సంక్షోభంలోకి పడిందన్నారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వం సబ్సిడీ పేరుతో రూ.1990 కోట్లు బాకీలతో డిస్కంలపై భారం వేసిందని తెలిపారు.

# వైసీపీ నేతల భూ కబ్జాలు, అక్రమాలపై ఫిర్యాదులు

- సీసీ రోడ్ల బిల్లులు మెక్కిన పార్టీ నాయకులు
- దళితులకు ఇచ్చిన స్థలాన్ని కబ్జా చేసి దౌర్జన్యం
- భూమి లీజుకు తీసుకుని ఆక్రమణకు యత్నం
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల గోడు



మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నేతల అక్రమాలు, భూ కబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల కార్యక్రమంలో నేతలకు అర్జీలు ఇచ్చి గోడు వెళ్లబోసుకున్నారు. 2017-2018 సంవత్సరం లో చినిగేపల్లిలో తాను సిమెంట్ రోడ్ల పనులు చేయగా వచ్చిన బిల్లులను వైసీపీ నేతలు కొట్టేశారని తిరుపతి జిల్లా చిన్నగొట్టుగల్లు మండలం ఇం గావాండ్లపల్లె గ్రామ పంచాయతీకి చెందిన బి.ప్రతాప్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని రావాల్సిన డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు. శాసనమండలి మాజీ చైర్మన్, ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ.షరీఫ్, రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ మండలి చైర్‌పర్సన్ పీతల సుజాత, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అర్జీలు స్వీకరించారు.

– గత ప్రభుత్వంలో వైసీపీ పార్టీ నాయకులు దళితులమైన తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. పోలీసు కేసు పెడితే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేశారన్నారు.అయినప్పటికీ వైసీపీ నాయకులు తమను బెదిరిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకు తమకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇళ్లు నిర్మించుకునేందుకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు.

– డిగ్రీ చదువుతున్న తన కుమారుడిని ఎవరో దారుణంగా కొట్టి చంపారని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసును పక్కదారి పట్టించేందుకు యాక్సిడెంట్‌లో చనిపోయాడని చెబుతున్నారని అనకాపల్లి జిల్లా చోడవరం మండలం చోడవరం రెల్లి వీధికి చెందిన సోమాదుల కృప అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. తన కుమారుడి చావుకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరింది.

– చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం పెద్ద రాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుమార్ సమస్యను వివరిస్తూ తన భూమిని లీజుకు తీసుకున్న వైసీపీ నేతలు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని కొట్టేసేందుకు యత్నించారని ఫిర్యాదుచేశారు. పెనుమూరు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అధికారులు విచారించి న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు.

– తన అనుభవంలో ఉండి తన పేరు మీద ఆన్‌లైన్ అయిన భూమిని కొట్టేసేందుకు గుంటూరుకు చెందిన లక్ష్మి అనే మహిళ కుట్ర పన్నుతుందని ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం కోవిలంపాడు గ్రామానికి చెందిన నన్నెసాని గుంటెయ్య నేతల ఫిర్యాదు చేశాడు. ఆమె బంధువులతో వచ్చి దౌర్జన్యం చేస్తోందని, అధికారులు తమ భూమిని సర్వే చేసి పూర్తి హక్కులు కల్పించాలని కోరింది.

– ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని, డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేయాలని పలువురు అభ్యర్థులు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని.. కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

– క్లాప్ ఆటోడ్రైవర్లు, సూపర్‌వైజర్ల నియామకం నిర్వహణను ఏజెన్సీ వ్యవస్థ నుంచి తప్పించి మున్సిపాలిటీ ఆఫీసు పరిధిలోకి తెచ్చి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి వేతనాలు చెల్లించాలని పలువురు అర్జీదారులు విజ్ఞప్తి చేశారు.

– గ్రామ పంచాయతీల్లో ట్యాంక్ వాచర్, ఎవెన్యూ వాచర్, గేట్ వాల్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్ ఇలా వివిధ రకాల పేర్లతో తాము 30 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు సిబ్బందిగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించి క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు.







# నాలుగు కార్పొరేషన్లకు డైరెక్టర్ల నియామకం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో యాదవ, గౌడ, మాల, గిరిజన సహకార కార్పొరేషన్‌లకు డైరెక్టర్ల నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో కార్పొరేషన్ కు 15మంది చొప్పున 60 మంది డైరెక్టర్లను నియామించింది. ప్రతి కార్పొరేషన్‌లో జనసేన నుంచి ఇద్దరికి, బీజేపీ నుంచి ఒకరికి డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు.

| యాదవ కార్పొరేషన్ | | | |
|---|---|---|---|
| 1. | బాలకృష్ణ యాదవ్ | కడప | బీజేపీ |
| 2. | బత్తుల నాగేశ్వరరావు | రాజానగరం | టీడీపీ |
| 3. | భాస్కర రావు తాడిబోయిన | మంగళగిరి | టీడీపీ |
| 4. | దాసరి రాజు | ఇచ్ఛాపురం | జనసేన |
| 5. | దూలి రంగ నాయకులు | యలమంచిలి | టీడీపీ |
| 6. | జి. అమ్లెట్ మస్తాన్ యాదవ్ | గుంతకల్లు | టీడీపీ |
| 7. | ఇప్పలి జగదీశ్వరరావు యాదవ్ | టెక్కలి | టీడీపీ |
| 8. | కె.వెంకటేశ్వర్లు యాదవ్ | నందికొట్కూరు | టీడీపీ |
| 9. | కేశవయ్య | పెనుకొండ | టీడీపీ |
| 10. | లక్ష్మీవరప్రసాద్ ప్రాసాదుల | విజయనగరం | టీడీపీ |
| 11. | మహేష్ బాబు పెనుబోయిన | దెందులూరు | టీడీపీ |
| 12. | మురళీ కృష్ణ మీసాల | వినుకొండ | టీడీపీ |
| 13. | నాగరాజు జనిగర్ల | కందుకూరు | టీడీపీ |
| 14. | నాగేశ్వరరావు గంగోడు | వెంకటగిరి | టీడీపీ |
| 15. | నక్కా నారాయణ మూర్తి | పిఠాపురం | జనసేన |

| గౌడ కార్పొరేషన్ | | | |
|---|---|---|---|
| 1. | ఆదినారాయణ మిద్దె | కొత్తపేట | టీడీపీ |
| 2. | భాస్కర్ గౌడ | పాతపట్నం | టీడీపీ |
| 3. | జంపని రామచంద్ర గౌడ్ | ఒంగోలు | టీడీపీ |
| 4. | కందుల వెంకట రమణ | చిలకలూరిపేట | టీడీపీ |
| 5. | లక్ష్మీశైలజ గౌడ్ | గుంటూరు ఈస్ట్ | టీడీపీ |
| 6. | మట్టా మంగరాజు | కాకినాడ | బీజేపీ |
| 7. | మట్టా ప్రకాష్ గౌడ్ | కాకినాడ రూరల్ | టీడీపీ |
| 8. | పంది ధనుంజయ గౌడ్ | గూడూరు(ఎస్సీ) | టీడీపీ |
| 9. | శ్రీకాంత్ బదుగు | పెద్దాపురం | టీడీపీ |
| 10. | సొంటి శివరామ ప్రసాద్ | పెనమలూరు | టీడీపీ |
| 11. | సూర్యారావు వెలగాన | నిడదవోలు | టీడీపీ |
| 12. | తుమ్మల చెంగయ్య | చంద్రగిరి | టీడీపీ |
| 13. | వీరమల్ల వరలక్ష్మి | ఉండ్రాజవరం | జనసేన |
| 14. | వెంకట్రామయ్య పామర్తి | భీమవరం | టీడీపీ |
| 15. | యామన నారాయణ గౌడ్ | కోటమూరు(రాజమండ్రి) | జనసేన |

| మాల కార్పొరేషన్ | | | |
|---|---|---|---|
| 1. | ఆంజనేయులు దాసరి | ఏలూరు | టీడీపీ |
| 2. | అప్పారావు బోనెల | ఆముదాలవలస | టీడీపీ |
| 3. | అప్పారావు కొల్లాబత్తుల | కాకినాడ రూరల్ | టీడీపీ |
| 4. | బాబూరావు బండ్లమూడి | పొన్నూరు | టీడీపీ |
| 5. | సి.బాబు | చిత్తూరు | బీజేపీ |
| 6. | చెల్లి అశోక్ | ముమ్మిడివరం | టీడీపీ |
| 7. | దానం లాజర్ బాబు | పిఠాపురం | జనసేన |
| 8. | కొండ్రు మరిదియ్య | నర్సీపట్నం | టీడీపీ |
| 9. | కొంకతి కమలమ్మ | తాడిపత్రి | టీడీపీ |
| 10. | మద్దా మణి | రాజమండ్రి రూరల్ | టీడీపీ |
| 11. | పొన్న యుగంధర్ | గంగాధర నెల్లూరు | జనసేన |
| 12. | పులిమిట్ల కుమారి | తిరుపతి | టీడీపీ |
| 13. | రాజేశ్వరరావు డియాల్ | గన్నవరం | టీడీపీ |
| 14. | రవి కుమార్ | కర్నూలు | టీడీపీ |
| 15. | సబ్బవరపు గణేష్ | అనకాపల్లి | టీడీపీ |

| గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ | | | |
|---|---|---|---|
| 1. | అరుణ్ కుమార్ నాయక్ సుగాలి | బనగానపల్లి | టీడీపీ |
| 2. | ఆపుల అరుణ | ఉదయగిరి | టీడీపీ |
| 3. | బొర్రా నాగరాజు | పాడేరు | టీడీపీ |
| 4. | బుక్యా కృష్ణా నాయక్ | పుంగనూరు | టీడీపీ |
| 5. | చెవుల అంజయ్య | యర్రగొండపాలెం | టీడీపీ |
| 6. | దాసరి లక్ష్మి | శృంగవరపుకోట | టీడీపీ |
| 7. | గొర్లె దేబోర సునీత | రంపచోడవరం | టీడీపీ |
| 8. | కె.సెవ్యా నాయక్ | యర్రగొండపాలెం | టీడీపీ |
| 9. | కన్నపరాజు మద్యం | పోలవరం | టీడీపీ |
| 10. | మేదర రవికుమార్ | పులివెందుల | టీడీపీ |
| 11. | ముదావత్ జీవుల నాయక్ | శ్రీశైలం | టీడీపీ |
| 12. | నిమ్మల నిబ్రం | పాలకొండ | జనసేన |
| 13. | పంగి రాజారావు | అరకు వాలీ | బీజేపీ |
| 14. | రమావత్ రమేష్ నాయక్ | గుంతకల్లు | టీడీపీ |
| 15. | వంపూరు గంగులయ్య | పాడేరు | జనసేన |

# గ్రామాలను స్వచ్ఛంగా ఉంచడం అందరి బాధ్యత

## 10. 15 గ్రామాలకు కలిపి ఉమ్మడి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు యోచన: మండలిలో డిప్యూటీ సీఎం పవన్



అమరావతి (చైతన్యరథం): గ్రామాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గ్రామాల్లో డంపింగ్ యార్డులపై శాసనమండలిలో జరిగిన చర్చకు పవన్ కల్యాణ్ జవాబిచ్చారు. గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇవ్వామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. స్కూల్స్ ఏర్పాటు చేయడానికే సెంటు భూమి లేని పంచాయితీలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలోనే 10,15 పంచాయితీలకు కలిపి ఒక ఉమ్మడి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని అన్నారు. త్వరలోనే డంపింగ్ యార్డ్‌ల ఏర్పాటు, నిర్వహణపై ఒక విధానం తీసుకొస్తామని స్పష్టం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టిపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలి. చెత్త ద్వారా వచ్చే సంపదను ఆయా కార్మికులకు కేటాయిస్తాం. బ్లీచింగ్ పౌడర్‌కే పంచాయతీల్లో డబ్బులు లేని పరిస్థితి ఉంది. పంచాయతీకి నిధులు సమకూర్చే సవాల్‌ను స్వీకరించి ముందుకు సాగుతాం. గ్రామాల్లో రోడ్డు వెంట కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకుంటాం. గత ఐదేళ్లలో పంచాయతీలను అనేక కారణాలతో నిర్వీర్యం చేశారు. సమూలంగా ప్రక్షాళన జరగాలి. స్వయం సమృద్ధిగా పంచాయతీలు ఎదగాలి. అల్లావుద్దీన్ అద్భుత దీపంలా అన్ని పరిష్కారాలు ఒకేసారి ఆయిపోవు. నిబద్ధతతో పనిచేసే నాయకత్వం ఉంటేనే ఇది సాధ్యం. పిఠాపురం నియోజకవర్గంలోని 54 పంచాయతీ ల్లో మేము చేసేది చేయగా.. ఎన్ఆర్ఐలు ముందుకు వస్తే వారి సాయం తీసుకుంటామని పవన్ పేర్కొన్నారు.

జగన్ ప్రభుత్వంలో పంచాయతీ భవనాలు, ఇతర కార్యాలయలకు రంగులు వేయడానికి అయిన ఖర్చుపై పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారు. పంచాయతీల్లో సచివాలయ భవనాలకు రంగులు వేయడానికి రూ.101 కోట్లు ఖర్చు అయిందని చెప్పారు. ఇందులో రంగులు వేయడానికి రూ.49 కోట్లు అయ్యాయని అన్నారు.వాటిని తొలగించి తిరిగి రంగులు వేయడానికి రూ.52 కోట్లకు పైగా ఖర్చు అయిందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఇతర కార్యాలయాలకు కూడా రంగులు వేశారని, ఆ ఖర్చును సంబంధిత శాఖలు తెలియజేస్తాయని పవన్ తెలిపారు.

# ఎమ్మెల్యే చీరపై రఘురామ ఆసక్తికర ప్రశ్న

**- అసెంబ్లీలో నవ్వులు**



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో కొన్ని చమత్కారాలు నవ్వులు పూయిస్తుంటాయి. అలాంటి ఘటనే మంగళవారం అసెంబ్లీలో జరిగింది. చేనేత కార్మికుల సమస్యలను నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి వివరించిన తీరుకు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సంతోషం వ్యక్తం చేశారు. చాలా చక్కగా మాట్లాడారని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కట్టిన చీరపై డిప్యూటీ స్పీకర్ చేసిన వ్యాఖ్యలతో సభలో నవ్వులు విరబూశాయి. నెలలో ఒక్క రోజు ప్రభుత్వ ఉద్యోగులు చేనేత వస్త్రాలు ధరించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించగా...ఇంతకీ మీరు ధరించింది చేనేత చీర లేదా వేరే చీరా.. అని ఎమ్మెల్యేను రఘురామ ప్రశ్నించారు. దీంతో తాను చేనేత చీర ధరించానని ఎమ్మెల్యే మాధవి నవ్వుతూ సమాధానం ఇచ్చారు. దీంతో సభ్యులు కూడా హాయిగా నవ్వుకున్నారు.

# మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసులో ఎవరినీ వదలం

**- మండలిలో మంత్రి అనగాని**



అమరావతి (చైతన్యరథం): మదనపల్లె దస్త్రాల దహనం కేసులో ఎంతటి వారున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. దస్త్రాల దహనం వెనక ఉన్న కుట్రపై మంగళవారం శాసనమండలిలో టీడీపీ సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సమాధానం ఇచ్చే క్రమంలో మంత్రి అనగాని.. మాజీ మంత్రి, ప్రస్తుత పుంగనూరు ఎమ్మెల్యే పెద్ది ఒడ్డి రామచంద్రారెడ్డి పేరును ప్రస్తావించారు. దీనిపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గందరగోళం తలెత్తింది. విచారణ ముగియకుండానే పేరును ఎలా ప్రకటిస్తారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. సీఐడీ దర్యాప్తులో ఉన్న అంశాల్నే తాను ప్రస్తావించానని మంత్రి అనగాని తెలిపారు. ఈ వ్యవహారంలో దోషులను వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. భూముల అక్రమాలపై ఉక్కుపాదంమోపుతామని చెప్పారు. ప్రజల భూములను అడ్డంగా దోచుకున్నవారిని ఒక్కరిని కూడా వదిలి పెట్టబోమని తెలిపారు.

# ప్రజల డబ్బుతో విలాసాలా?

**- ఎవరూ సహించరన్న మంత్రి కందుల దుర్గేష్**

**- రుషికొండ ప్యాలెస్‌పై మండలిలో చర్చ**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో విశాఖ తీరంలోని రుషికొండపై 58 గదుల హరిత రిసార్ట్‌ను కూలగొట్టి పెద్ద ప్యాలెస్‌లు నిర్మించారని మంత్రి కందుల దుర్గేష్ ధ్వజమెత్తారు. ప్రజల డబ్బుతో ఇలాంటి విలాసాలు చేస్తామంటే ఎవరూ అంగీకరించరన్నారు. మండలిలో మంగళవారం స్వతంత్ర సభ్యుడొకరు.. రుషికొండ ప్యాలెస్ నిర్మాణాన్ని ఏం చేయబోతున్నారన్న ప్రశ్నకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. రుషికొండ ప్యాలెస్ విషయంలో వైసీపీ అందరినీ మోసం చేసింది. ఇక్కడ రిసార్టులు కడుతున్నామని ప్రజలను నమ్మించి.. ఏడు బ్లాకులుగా విభజించి ప్రజాధనంతో భారీ ప్యాలెస్‌ను నిర్మించింది. అద్భుతమైన ప్రపంచ స్థాయి రిసార్టు కడుతున్నామని చెప్పి ముఖ్యమంత్రి కోసం ప్యాలెస్ నిర్మించడం ప్రజాధనం దుర్వినియోగం కాదా.. అని దుర్గేష్ నిలదీశారు. దీనిని ఇప్పుడు ఏం చేయాలన్న దానిపై అందరితోనూ చర్చిస్తున్నట్టు మంత్రి కందుల తెలిపారు. ప్యాలెస్ నిర్మించిన వైసీపీ స్థానికంగా ఉన్న.. రిసార్టుల ద్వారా వచ్చే ఆదాయానికి గండి కొట్టిందన్నారు. అక్కడ ఉన్న పాత హరిత రిసార్ట్‌కు మంచి ఆదాయం వచ్చేదన్నారు.

**కేసు పెట్టాలి: మంత్రి అచ్చెన్న**

మరో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్యాలెస్‌ల నిర్మాణ సమయంలో ఎవరినీ ఆ దరిదాపులకు కూడా రానీయలేదని గుర్తుచేశారు. కళ్ల ముందు ఇంత దోపిడీ జరిగితే ఊరుకోవాలా అని నిలదీశారు. అందరినీ తీసుకెళ్లి రుషికొండ నిర్మాణాలు చూపిస్తే ఇంకెవరూ ఇలా మాట్లాడరన్నారు. ప్రజలను మోసగించిన వారిపై కేసులు పెట్టాలన్నారు. రుషికొండ నిర్మాణాలను చూస్తే.. నోరు వెళ్లబెట్టాల్సిందేనని అచ్చెన్న వ్యాఖ్యానించారు. ఒకవైపు అప్పులు చేస్తూ..రాష్ట్రాన్ని దివాలా తీయించిన అప్పటి ముఖ్యమంత్రి.. రుషికొండను ధ్వంసం చేశారని, కనీసం అక్కడ ఏం జరుగుతోందో చూసేందుకు కూడా ఎవరినీ అనుమతించలేదన్నారు. వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణకు కూడా రుషికొండపై ఏం జరుగుతోందో చూసేందుకు అనుమతి ఇచ్చి ఉండరని వ్యాఖ్యానించారు. అంతకుముందు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాల్లో అవకతవకలు జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వెల్లడి



శ్రీకాకుళం (చైతన్యరథం): పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు తమ వంతుగా సాయం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర గ్రంథాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. శ్రీకాకుళంలో కేంద్ర గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎర్రన విద్యాసంకల్పం కింద బీరువాతోపాటు.. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను బహూకరించారు. ముందుగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి దివంగత కేంద్రమంత్రి ఎర్రన్నాయుడి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కేంద్ర గ్రంథాలయానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గ్రంథాలయాలను ఉపయోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధించి.. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తమ గ్రంథపాలకులు ఎం.చంద్రశేఖర్, జి.గోవిందరావు, కె.చిరంజీవులు, ఎన్.చాయారతన్, కాళ్ళరాజు, ఎస్.వి.రమణమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు, కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వీవీజీఎస్ శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ భాస్కరరాజా, జిల్లాలోని గ్రంథాలయాధికారులు పాల్గొన్నారు.

## తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ సెంటర్‌ను సందర్శించిన ఎంపీ కలిశెట్టి




విజయనగరం (చైతన్యరథం): తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్‌ను సందర్శించిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు, ఐ.టీ అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సందర్శించారు. ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతను భట్టాచార్యని కలుసుకున్న ఎంపీ... విద్యా విధానం మరియు పరిశోధనల గురించి మాట్లాడారు. ఇన్స్టిట్యూట్ బోధన మరియు నాన్-బోధన సిబ్బందితో చర్చలు జరిపారు. ఈ ఇన్స్టిట్యూట్ స్థాపనకి సంబంధించి 2015లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వారా చంద్రబాబునాయుడు దూరదృష్టిని గుర్తు చేశారు. 260 ఎకరాల భూమిని భూ సేకరణ చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించడం ద్వారా ఈ ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ ఏర్పడిందని, ఇది చంద్రబాబునాయుడు దూర దృష్టికి చిహ్నం అని ఎంపీ అప్పలనాయుడు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులు ఈ కట్టడానికి తోడ్పడ్డాయని, ప్రస్తుతం పరిశోధన మరియు అభివృద్ధి రంగాల్లో ఉన్న అత్యంత ప్రఖ్యాత విద్యాసంస్థలలో ఒకటిగా ఉందన్నారు. ఇక్కడ వివిధ వ్యాధులపై వ్యాక్సిన్ల అభివృద్ధి జరిగుండడంతో పాటు, శాస్త్రీయ పరిశోధనలకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఇన్స్టిట్యూట్ చేసిన పనులు ప్రశంసలు పొందుతున్నాయనీ, జాతీయ స్థాయిలో అనేక అవార్డులను కూడా గెలుచుకుందని డైరెక్టర్ తెలిపారు.

## కిడ్నీ ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పలాస (చైతన్యరథం): ఉద్దానం ప్రాంతంలో ఉన్న కిడ్నీ ఆసుపత్రిపై ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి పెట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. అసెంబ్లీలో సోమవారం ఆమె మాట్లాడుతూ... ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్యతో వేల మంది మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2023లో వైకాపా ప్రభుత్వం కిడ్నీ పరిశోధన కేంద్రంలో సదుపాయాలు కల్పించకుండానే ఎన్నికలకు నాలుగు నెలల ముందు హడావుడిగా ప్రారంభించేశారన్నారు. 73 మంది వైద్యులు అవసరం ఉండగా 17 ఖాళీలు మాత్రమే భర్తీ చేశారని పేర్కొన్నారు. ఆసుపత్రి ద్వారా 700 గ్రామాలు, 2 లక్షల మందికి వైద్యం నిర్వహించాల్సి ఉండగా, డయాలసిస్ యూనిట్లు 10 మాత్రమే ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం ఎన్జీవో సంస్థ అధ్వర్యంలో పరిశోధనలు చేస్తున్నారని ప్రజల్లోకి మాత్రం వెళ్లడం లేదని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు వచ్చి కలెక్టర్తో ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తే ఉద్దానం ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

## విశాఖ లో "లా" విద్యార్థిని గ్యాంగ్ రేప్

- ప్రేమికుడే దగ్గరుండి అతని ఫ్రెండ్స్‌తో మూకుమ్మడిగా అత్యాచారం
- గాజువాక పోలీసులకు బాధితురాలి తండ్రి ఫిర్యాదు
- అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షిస్తామన్న హోంమంత్రి



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రియుడే నయవంచకుడిగా మారాడు. ప్రియురాలిపై తన ఫ్రెండ్స్ తో అత్యాచారం చేయించాడు. గ్యాంగ్ రేప్‌తో ఆమె అవమానభారంతో కృంగిపోయింది. ఆమెతో ఏకాంతంగా ఉన్న సమయంలో తీసిన వీడియోలను చూపించి ఆమెను బెదిరించి మళ్ళీ తమ కోర్కెను తీర్చమని చెప్పడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి విషయం అడుగగా ఆమె జరిగిందంతా చెప్పడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించి తమ కుమార్తెకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు. ఇక వివరాల్లోకి వెళ్తే విశాఖ జోన్ 2 ప్రాంతానికి చెందిన లా విద్యార్థిని తనతో పాటు చదువుతున్న మరో వ్యక్తి ప్రేమించుకుంటున్నారు. పెళ్లి కూడా చేసుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారిద్దరూ శారీరకంగా ఒక్కటయ్యారు. తర్వాత దాబా గార్డెన్స్ వద్దకు ఆమెను రప్పించి తన ఫ్రెండ్ రూమ్‌కి తీసుకెళ్లి బలవంతంగా ఆమెతో శారీరకంగా కలిసాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ప్రియుడి స్నేహితులు ముగ్గురు ఆమెను బలవంతం చేసి గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. దీంతో ఆమె అవమాన భారంతో కృంగిపోయింది. ప్రియుడే దగ్గరుండి అతని ఫ్రెండ్స్‌తో మూకుమ్మడిగా అత్యాచారం చేయించడంతో ఆమె తట్టుకోలేకపోయింది. తన ప్రియుడిని నిలదీసి అడిగినా అతను కూడా ఆమెను బెదిరించడం ప్రారంభించాడు. ఆ తర్వాత కూడా అతని స్నేహితులు ఆమెను బెదిరించి తమ వద్దకు రమ్మని చెప్పేవారు. ఆమెతో కలిసినప్పుడు తీసిన వీడియోలను బయట పెడతామని ఆమెను బెదిరించేవారు. వారి వేధింపులకు తాళలేక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. అది గమనించిన తండ్రి ఆమె ప్రయత్నాన్ని నిలువరించి అసలు విషయం అడగడంతో ఆమె జరిగిందంతా చెప్పింది. వెంటనే కుటుంబ సభ్యులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన జరిగింది టూ టౌన్ లిమిట్స్‌లో కావడంతో ఆ పోలీస్ స్టేషన్ కి రిఫర్ చేశారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు టూ టౌన్ సిఐకి, ఏసీపీకి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసును తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితుల్లో ముగ్గురు లా స్టూడెంట్స్ కాగా, మరో నిందితుడు వరుణ్ మోటర్స్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్నాడు.

**ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత**

విశాఖలో లా స్టూడెంట్ అత్యాచార ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ పోలీస్ కమిషనర్ తో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ మంత్రికి తెలిపారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అనిత తెలిపారు.

## విశాఖలోని సెంటు పట్టాలపై విచారణ జరిపించాలి

విశాఖ (చైతన్యరథం): గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు.. విశాఖ నగరానికి 50, 60 కి. మీ. దూరంలో ఉండే ఆనందపురం, పద్మనాభం మండలాల్లోని కొండవాలు ప్రాంతాల్లో సెంటు స్థలాల లేఅవుట్లు వేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు. భారీ వర్షం పడితే కాలనీల్లో పడవలు వేసుకుని తిరగాల్సి వస్తుంది. విశాఖ జిల్లాలో 31,240 మంది లబ్ధిదారులు స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్నారు. వారి చేత బ్యాంకుల నుంచి రూ.35వేల చొప్పున రుణం తీయించి ఇళ్లకు చెల్లించేలా ఒత్తిడి చేశారు. తూర్పు నియోజకవర్గానికి కేటాయించిన ఇళ్లలో 921 ప్రారంభం కాలేదు, 3790 ఇళ్ల పునాదులకు గోతులు తీశారు. 2022 ఆగస్టులో లేవుట్ల నిర్మాణం, జంగిల్ క్లియరెన్స్ కోసం వుడాకు రూ.150 కోట్లను కేటాయించారు. ఇప్పటి వరకు రహదారులు, కాలువలు, స్తంభాలు వంటి సదుపాయాలు కల్పించలేదు. ఆయా అంశాలపై గృహనిర్మాణ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యేల నుంచి నివేదిక తీసుకోవాలని వెలగపూడి కోరారు.



## పర్యాటకానికి అవకాశాలు ఉన్న ప్రాంతం కోనసీమ

- పర్యాటకంతో పాటు దేవాలయాల అభివృద్ధికి దృష్టి సారించాలి : బండారు సత్యానందరావు

కొత్తపేట (చైతన్యరథం): పర్యాటకానికి అన్ని అవకాశాలు ఉన్న ప్రాతం డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈరోజు జరిగిన శాసన సభ సమావేశంలో ప్రస్తావించారు.పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం అయిన కోనసీమ పారిశ్రామికంగా వసతులు వున్నా వెనుకబడి ఉందని,కేరళ తరహాలో పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేయాలని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌కి విజ్ఞప్తి చేశారు. గోదావరి నది జలపాతాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని పైర్లు కలిగిన కోనసీమ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే ఏడు శనివారాల దేవుడిగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతీ శనివారం సుమారు 80 వేల మంది భక్తులు వస్తారని,అలాగే మందపల్లి శనీశ్వర స్వామి ఆలయం,అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం,అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఎన్నో ఉన్న ప్రాంతం కనుక దేవాలయాల పర్యాటక ప్రదేశాలుగా కూడా అభివృద్ధి చేయాలని కోరారు.కోనసీమ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందితే తద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పర్యాటక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పర్యాటక రంగం వల్ల ఆదాయం వనరులు సమకూరి దేశ వృద్ధిరేటు పెరుగుతోందన్నారు. జిల్లాలో పర్యాటకంగా అభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నాయని వీటన్నింటినీ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని టూరిజం అధికారులను సూచించాలని కోరారు.



# ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తాం

◆ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. మంగళవారం గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. వాకర్స్, క్రీడాకారులను అడిగి స్టేడియంలో ఉన్న వసతులు, సమస్యల గురించి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆరా తీశారు. అనంతరం స్టేడియంలోనే వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన ఎజెండాలుగా స్టేడియం సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. స్టేడియంలో ప్రధానంగా వర్షాకాలంలో చినుకు పడితే ట్రాక్ మొత్తం చిత్తడిగా మారిపోతుందని, దీనివలన వృద్ధులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. టెన్నిస్ కోర్టులో లైటింగ్ సమస్య ఉందని, టేబుల్ టెన్నిస్ 1 టేబుల్ మాత్రమే ఉందని, దీనిని ఆరు టేబుల్స్ పెంచాలన్నారు. జిమ్ సెంటర్‌లోని పరికరాలు పాతవిగా ఉన్నాయని, వీటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేయాలని కోరారు. స్విమ్మింగ్ పూల్ నిర్వహణ సరిగ్గా లేదని, ఆధునికరించాలని సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దీనికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పందిస్తూ... ఎన్టీఆర్ స్టేడియం నియోజకవర్గానికి తలమానికమని, అటువంటి స్టేడియంలో ఇన్ని సమస్యలు తిష్టవేయటం చూస్తుంటే బాధగా ఉందన్నారు. వీటన్నిటిపై దృష్టి పెడుతున్నామని, కమీషనర్ పులి శ్రీనివాసులతో కలసి సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామినిచ్చారు.

**100 శాశ్వత సభ్యత్వాలు చేయడమే లక్ష్యంగా పనిచేయాలి**

37వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు షేక్ లాల్ వజీర్‌ని ఎమ్మెల్యే గళ్లా మాధవి అభినందించారు. నియోజకవర్గంలో 100 శాశ్వత సభ్యత్వాలు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, దామచర్ల శ్రీనివాస్‌రావు, పోపూరి నరేంద్ర, ముత్తినేని రాజేష్, వజ్జ రామకృష్ణ, లాల్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# అమాత్యుడుతో మర్యాదపూర్వక భేటీ

కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని మంగళవారం ఏపి బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరి బోర్డు చైర్మన్ గొట్టుముక్కల రఘు రామరాజు విజయవాడలోని కార్మిక శాఖా మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తనకు ఏపి బిల్డింగ్ అండ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరి బోర్డు చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి యువ నాయకుడు నారా లోకేష్‌కి, కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి ధన్యవాదాలు తెలిపారు. తనకు లభించిన అవకాశంతో కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాలని గొట్టుముక్కల రఘు రామరాజుకు మంత్రి సూచించారని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, దాసరి కనకరావు, చరణ్ యాదవ్, కాకు మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్త పాడె మోసిన దేవినేని ఉమా



మైలవరం నియోజకవర్గం గొల్లపూడి గ్రామంలో అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కారెంపూడి రవీంద్ర భౌతికకాయాన్ని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని రవీంద్ర పార్థివదేహాన్ని మోశారు.

# ఇరిగేషన్ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

• జలవనరుల శాఖ పనితీరుతో మరలా రైతులకు స్వర్ణ యుగం అందిస్తాం : ప్రత్తిపాటి



అమరావతి (చైతన్యరథం): జలవనరుల శాఖపై ఈ రోజు జరిగిన చర్చ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ కమీషన్ల కోసం రివర్స్ టెండరింగ్ విధానం తీసుకొచ్చిన జగన్, పోలవరం, వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను మూలన పడేశారని, ఇరిగేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో జలకళ పోయి,కరువు బయటపడుతున్నా జగన్ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో 62 ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి,23 ప్రాజెక్టులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2014 -19 సంవత్సరాలలో 68,293 కోట్లు ఖర్చు చేసి 7 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు అందించడంతో పాటు, 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందన్నారు. అదేవిధంగా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో భారీగా చెరువుల అనుసంధానం, చెక్ డ్యాముల నిర్మాణం చేయగా, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా మొత్తం ఇరిగేషన్ వ్యవస్థనే నాశనం చేశారని ప్రత్తిపాటి పుల్లారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఎక్కువగా ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై, ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా నాగార్జున సాగర్ కుడి కాల్వ చివరి ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు అవసరమైన కాల్వలు, డ్రైన్ల మరమ్మత్తులను కూడా గత ఐదేళ్లుగా చేపట్టకపోవడంతో నీళ్ళు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జలవనరుల శాఖ వీటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు.

# సభ్యత్వ నమోదుపై దృష్టి పెట్టండి : టీడీపీ నేత కన్నా నాగరాజు

సత్తెనపల్లి (చైతన్యరథం): నియోజకవర్గంలో కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ మండలం లంకెలకూరపాడు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యకరామాన్ని మండల మరియు గ్రామ, పార్టీ నాయకులతో కలసి గుంటూరు నగర మాజీ మేయర్, సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు మంగళవారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలారా! పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశంపార్టీ సభ్యత్వం తీసుకోండి. 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందని, దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశంపార్టీదేనని, ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# సీసీఐ గుండెల్లో రైళ్లు

• రంగంలోకి దిగిన సిసిఐ ప్రత్యేక పర్యవేక్షణ అధికారి

• పెమ్మసాని జోక్యంతో కదిలిన కేంద్ర కార్యాలయ యంత్రాంగం

• వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేయనున్న డైరెక్టర్ మార్కెటింగ్ విజయ్ కురదగి

గుంటూరు (చైతన్యరథం): పత్తి కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ జోక్యం కేంద్ర సీసీఐ కార్యాలయ యంత్రాంగాన్ని కదిలించింది. కొనుగోలు కేంద్రాలలో తలెత్తుతున్న నిర్లక్ష్య ధోరణిపై పర్యవేక్షణపై దృష్టి సారించింది. కొనుగోళ్లలో కొనసాగుతున్న మందకొడి వైఖరిని పరిశీలించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ అధికారిగా డైరెక్టర్ మార్కెటింగ్ విజయ్ కురదగి బుధవారం నుంచి గుంటూరు జిల్లాలో పర్యవేక్షించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 కొనుగోలు కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా అందులో కేవలం 20 కేంద్రాలు మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. మిగిలిన 11 కేంద్రాల్లో కొనుగోళ్ళు ప్రారంభించకపోవడంతో ప్రస్తుతం జరుగుతున్న కొనుగోళ్లలో వేగం పెంచేలా కేంద్ర యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇటీవలే కుర్నూతల గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అయితే ఆ అనంతరం కొనుగోలు నిలిపివేస్తూ సీసీఐ అధికారులు తీసుకున్న చర్యలపై అటు పెమ్మసాని, ఇటు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను అధికారులు పెడుతున్న ఇబ్బందులపై పెమ్మసానికి రైతులు ఏకరువు పెట్టడంతో కేంద్ర కార్యాలయ అధికారులకు పెమ్మసాని ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర కార్యాలయ ఆదేశాల నిమిత్తం ప్రత్యేక పర్యవేక్షణ అధికారి గుంటూరుకు ఇప్పటికే చేరుకున్నారు. అయితే కొనుగోలు కేంద్రాలుగా గుర్తించిన పలు మిల్లు యాజమాన్యాలపై సీసీఐ అధికారులు నెపం మోపుతూ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలుగా గుర్తించడానికి ముందే తగు చర్యలను తీసుకోవలసిన అధికారులు ఇప్పుడు సాకులు వెతుకుతూ జిల్లాలోని పలువురు యాజమాన్యాలను బాధ్యులను చేసే ప్రయత్నం జరుగుతోందని తెలుస్తోంది. మందకొడిగా సాగుతున్న పత్తి కొనుగోళ్లలో వేగవంతం చేయడంలో పెమ్మసాని ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో ఎల్వోసీ చెక్కులు అందజేత

• స్థానిక నాయకులతో అందజేయించిన మంత్రి నారా లోకేష్

• బాధితుల ఇంటికి వెళ్లి అందజేసిన టీడీపీ నాయకులు

• మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన చల్లపల్లి లక్ష్మీనారాయణ, తాడేపల్లి సుందరయ్య నగర్‌కు చెందిన పెద్దసింగ్ ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యానికయ్యే ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని వారు మంత్రి నారా లోకేష్‌కు తెలియజేయడంతో తక్షణమే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్వోసీలను విడుదల చేయించారు. ఆ చెక్కులను టీడీపీ నాయకులు బాధితుల ఇళ్లకు వెళ్లి మంగళవారం అందజేశారు. చల్లపల్లి లక్ష్మీనారాయణకు రూ.1,08,600 చెక్కును, పెద్దసింగ్ ఈశ్వరమ్మకు రూ. 1,75,000 విలువైన ఎల్వోసీ చెక్కులను అందజేశారు. వైద్య చికిత్సకి సహకారం అందించిన మంత్రి నారా లోకేష్‌కు బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం ఐఐఎస్ఈఆర్





- తిరుపతిలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటు గర్వకారణం
- పరిశోధన, వ్యాక్సిన్ల అభివృద్ధికి అవకాశాలు
- విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

తిరుపతి, చైతన్యరథం: నగరంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) సెంటర్‌ను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం సందర్శించారు. డైరెక్టర్, ప్రొఫెసర్ శాంత, భట్టా చార్యను కలుసుకుని విద్యా విధానం, పరిశోధనలపై చర్చించారు. అదేవిధంగా ఇనిస్టిట్యూట్ బోధన, బోధనేతర సిబ్బందితో చర్చలు జరిపారు. 2015లో సీఎం చంద్రబాబు దూరదృష్టితో ఇనిస్టిట్యూట్ ఏర్పడిరదని గుర్తుచేశారు. 260 ఎకరాల భూ సేకరణ చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించడం ద్వారా ఈ ప్రతిష్టాత్మక సంస్థ ఏర్పడిరదని చెప్పారు. ఐఐఎస్ఈఆర్ ప్రస్తుతం పరిశోధన, అభివృద్ధి రంగాల్లో ఉన్న అత్యంత ప్రఖ్యాత విద్యాసంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఇక్కడ వివిధ వ్యాధులకు సంబంధించి వ్యాక్సిన్ల అభివృద్ధితో పాటు, శాస్త్రీయ పరిశోధనలకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఇన్స్టిట్యూట్ చేసిన పనులు ప్రశంసలు పొందుతున్నాయని, జాతీయ స్థాయిలో అనేక అవార్డులను కూడా గెలుచుకుందని ఈ సందర్భంగా డైరెక్టర్ వివరించారు. భారతదేశంలో వ్యాసరచనకు కేవలం 7 ఐఐఎస్ఈఆర్ సంస్థలు ఉండడం, అందులో ఒకటి తిరుపతిలోని ఉండటం గర్వకారణమన్నారు. చంద్రబాబు విశ్వసనీయతకు ఇనిస్టిట్యూట్ నిదర్శనమన్నా రు. విద్యార్థులు ఇలాంటి ప్రఖ్యాత సంస్థల ద్వారా మంచి జ్ఞానం సంపాదించి భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి ఇనిస్టిట్యూట్ స్థాపనకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. పరిశోధనలకు ఇది ముఖ్య కేంద్రంగా పనిచేయాలని, ఇలాంటి గొప్ప ఇన్స్టిట్యూట్‌ను ఉపయోగిం చుకోవాలని సూచించారు. యువతకు ఇనిస్టిట్యూట్ ఎంత ఉపయోగకరమో వివరిస్తూ భవిష్యత్తులో యువత దేశానికి మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు సంస్థ సార్వజనీనంగా మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు.

# మాట ఇచ్చారు.. పనులు ప్రారంభించారు

- ఎమ్మెల్యే కోటంరెడ్డి చొరవతో జమ్ము తొలగింపు



నెల్లూరు, చైతన్యరథం: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్ డ్రైవర్స్ కాలనీలో జమ్ము పేరుకుపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా వీక్షించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి రెండురోజుల్లో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంతంలో జమ్ము తొలగింపు పనులను ప్రారంభించారు. డ్రైవర్స్ కాలనీ ప్రాంతంలో జమ్ము ఎక్కువగా ఉండటంతో పాములు, ఇతర కీటకాల బారినపడుతున్నారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి జమ్ము తొలగింపు పనులను పరిశీలించి తగు సూచన లు చేశారు. అలాగే త్వరలో కాలువ నిర్మాణ పనులు కూడా ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పురుషోత్తం యాదవ్, శివచారి, వెంకన్న యాదవ్, జహీర్, మాధవి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి వీవర్స్‌శాల నమూనా ప్రతిపాదనలు ఉన్నాయా?

అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రశ్న - ఇద్దరు ఎంపీలు ముందుకు వచ్చారని మంత్రి సవిత వెల్లడి



అమరావతి, చైతన్యరథం: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మంగళవారం అసెంబ్లీలో నేతన్నల సమస్యలపై ప్రస్తావించారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలైన పాటూరు, గుమళ్లదిబ్బ వంటి ప్రాంతాల్లో చేనేతలు అధికంగా ఉన్నారని, వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించే చేనేత రంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలని కోరారు. మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహించే మంగళగిరిలో వీవర్స్ శాల వంటి నాలెడ్జ్ అండ్ మార్కెటింగ్ సపోర్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ప్రతిపాదన ఉందా? ఉంటే అలాంటి వసతులు బాటు కోవూరు నియోజకవర్గానికి కల్పించాలని విన్నవించారు. చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా కల్పించే అవకాశాలపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రశ్నలకు చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత సమాధాన మిచ్చారు. గత ప్రభుత్వం చేనేత కార్మికు లను పట్టించుకోలేదని, అన ర్హులకు పథకాలు అమలు చేసి అర్హులకు తీవ్ర అన్యాయం చేశారని తెలి పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతలకు మేలు జరిగేలా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఆప్కో షోరూంలను కూడా ప్రారంభిస్తున్నామని చెప్పారు. బిర్లా కంపెనీతో కూడా చర్చించామని, నాలుగు, ఐదు జిల్లాల్లో క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు వారు ముందుకు వచ్చినట్లు తెలిపారు. వీవర్స్ శాలలకు సంబంధించి ఇద్దరు ఎంపీలు ఆయా జిల్లాల్లో ఏర్పాటుకు ముందుకు వచ్చారని వివరించారు. వివిధ ప్రాంతాల్లో ఎగ్జిబిషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# టీడీపీతోనే వన్నె కులానికి ఆదరణ

- రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మిన్నల్ రవి



శ్రీకాళహస్తి చైతన్యరథం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన తరువాతనే వన్నె కులానికి ఆదరణ లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సి.ఆర్.రాజన్, డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి తామంతా సమిష్టిగా, క్రమశిక్షణతో పనిచేస్తామని సి.ఆర్.రాజన్ పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ అకృత్యాలు, దౌర్జన్యాలకు బలైన అనేక సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, బిసి వర్గాల వారికి చట్టపరమైన రక్షణ కల్పించడానికి అవసరమైన రక్షణ చట్టాన్ని అతి త్వరలోనే తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మిన్నల్ రవి పేర్కొన్నారు. వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టరుగా నియమితులైన సి.ఆర్.రాజన్, మిన్నల్ రవి, బాలసుబ్రహ్మణ్యంలకు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుడు పేట బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.యస్.రెడ్డి, చంద్రా రెడ్డి, మణి కంఠ తదితరులు పాల్గొన్నారు

# సోమశిల ఉత్తర కాలువ వెడల్పు చేయాలి

- రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యలపై మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, చైతన్యరథం: కందుకూరు నియోజకవర్గం ప్రజల జీవనాడి రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల ప్రాజెక్టు నుంచి గొట్టిపాటి కొండపనాయుడు నార్త్ కెనాల్ ద్వారా 1.5 టీఎంసీలు నీరు రాళ్లపాడు ప్రాజెక్టుకు రావాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఆ కాలువలో నీటిపారుదల సరిగా లేక 0.5 టిఎంసి నీరు మాత్రమే ప్రాజెక్ట్ చేరటం ద్వారా పూర్తిస్థాయిలో నీరు రాక ఆయకట్టు రైతాంగం పంటలు పండించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాసనసభ దృష్టికి తెచ్చారు.రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యలపై తొలిసారి అసెంబ్లీలో మాట్లాడినారు.ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2018లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మా స్వగ్రామమైన బడేవారిపాలెం పర్యటనలో రాళ్లపాడు ఎడమ కాలువ పనులకు సంబంధించిన జీవో నెంబర్ 116 ద్వారా ఎడమకాలువ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ఎడమ కాలువ పనులు పూర్తి అయితే వలేటివారిపాలెం,లింగసముద్రం మండలంలోని వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని తెలిపారు.. కానీ గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులపై ఎటువంటి పురోగతి లేదని ధ్వజమెత్తారు.గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు రాళ్లపాడు ప్రాజెక్టును డిపీఐ ఇరిగేషన్ పథకంలో ప్రాజెక్ట్ అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కానీ గత ప్రభుత్వంలో ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరారు.

# తిరుపతి వాసులకు శ్రీవారి దర్శనంపై హర్షం

- చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

తిరుపతి, చైతన్యరథం: నగర వాసులకు వారంలో ఒకరోజు శ్రీవారి దర్శనం పునరుద్ధరిస్తూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తూ జనసేన పార్టీ నాయకులు ఎన్డీయే నేతలకు పాలాభిషేకం చేశారు. మంగళవారం సాయంత్రం నాలుగు కాళ్ల మండపం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ బోర్డ్ చైర్మన్ బి.ఆర్.నాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగుకాళ్ల మండపం వద్ద జరిగిన సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు తిరుమల పవిత్రతను కాపాడు తామని, స్థానికులకు దర్శనం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ అమలు చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి మేరకు తొలి పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. తిరుమలను టూరిస్టు కేంద్రంగా గత వైసీపీ ప్రభుత్వం మార్చి టికెట్లు అమ్ముకుని స్థానికులకు దర్శనాన్ని రద్దు చేసిందని జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి ఆరోపించారు. తిరుమల పవిత్రత పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. స్థానికులకు దర్శనం పునరుద్ధరించినట్లే.. తిరుపతిలో రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లు ఇచ్చేలా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృషి చేస్తారని తెలిపారు.



